# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 23-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:77 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## కేన్స్‌లో సిందూరంతో ఐశ్వర్య రాయ్...

కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025 వేడుకల్లో భారతీయ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ తన ప్రత్యేకమైన ఆహార్యంతో అందరి దృష్టిని ఆకర్షించారు. మే 21న జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె పాపిటలో సిందూరం ధరించి కనిపించడం విశేషం. సంప్రదాయ భారతీయ ఆభరణాలతో, తెల్లటి చీరలో మెరిసిన ఐశ్వర్య, సిందూరంతో తన లుక్‌ను పూర్తిచేశారు. ఈ ఫోటోలు ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అయ్యాయి.

## యూపీలో ఘోరం...

ఉత్తరప్రదేశ్‌లోని మురాదాబాద్‌లో సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రిన్సిపాల్ కార్యాలయంలోనే 12 ఏళ్ల దళిత బాలికపై ఐదుగురు తోటి విద్యార్థులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలికి శీతల పానీయంలో మత్తుమందు కలిపి ఇచ్చి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టారు.

## దేశంలో మళ్లీ కరోనా అలజడి..

- ముంబై, చెన్నై, అహ్మదాబాద్ నగరాల్లో అధిక వ్యాప్తి
- మహారాష్ట్రలో మే నెలలో 95 కొత్త కేసులు నమోదు
- తమిళనాడులోనూ పెరుగుతున్న కోవిడ్ బాధితులు
- ప్రస్తుతానికి కేసులన్నీ స్వల్ప లక్షణాలతోనే ఉన్నట్లు వెల్లడి




## కుప్పకూలిన మార్కెట్లు...

- గురువారం నాడు కుదేలైన దేశీయ స్టాక్ మార్కెట్లు
- అమెరికా ట్రెజరీ ఈల్డ్స్ పెరుగుదల, ఆర్థిక లోటు ఆందోళనలే ప్రధాన కారణం







# పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టాం...

### నా నరాల్లో రక్తం కాదు సిందూరం మరుగుతోంది..

- 22 నిమిషాల్లోనే ఉగ్రవాదుల పనిపట్టామని వెల్లడి
- పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామన్న ప్రధాని
- సిందూరం తూటాగా మారితే ఏమవుతుందో చూపించామని వెల్లడి
- రాజస్థాన్‌లోని బికనీర్ లో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**రాజస్థాన్, మే22,(నిజంచెపుతాం)** పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. రాజస్థాన్‌లోని బికనీర్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను కేవలం 22 నిమిషాల్లోనే ధ్వంసం చేశామని తెలిపారు."ఏప్రిల్ 22 నాటి దాడికి ప్రతిస్పందనగా మే 7న చేపట్టిన ఆపరేషన్‌లో ఉగ్రవాదులకు చెందిన 9 అతిపెద్ద స్థావరాలను 22 నిమిషాల్లో ధ్వంసం చేశాం.



### కమీషన్ల నుంచి డైవర్షన్ కోసమే
# కాళేశ్వరం డ్రామా..

- కాళేశ్వరంపై నిజం నిలకడగా తేలుతుందన్న కేటీఆర్
- బ్యారేజీలో రెండు పగుళ్లకే అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం
- సీఎం రేవంత్ రెడ్డి ఓ అపరిచితుడు అని ఎద్దేవా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు

### తమిళనాడు మద్యం కేసులో
# ఈడీ దర్యాప్తుపై స్టే

- అన్ని హద్దులూ మీరుతోందంటూ అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం
- డీఎంకే ప్రభుత్వ పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు




### ఆపరేషన్ సిందూర్ ఎందుకు ఆగిపోయిందో
# మోదీ చెప్పాలి...

- భారత్-పాక్ మధ్యవర్తిత్వంపై ట్రంప్ వ్యాఖ్యలు
- ప్రధాని మోదీ మౌనాన్ని ప్రశ్నించిన జైరాం రమేష్
- గత 11 రోజుల్లో ట్రంప్ 8 సార్లు ఇదే ప్రస్తావన
- 'ఆపరేషన్ సిందూర్'ను తానే ఆపించానన్న ట్రంప్
- ట్రంప్ వాదనలను ఖండించిన భారత విదేశాంగ శాఖ



భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించడంలో తాను కీలక పాత్ర పోషించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చేస్తున్న ప్రకటనలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ తప్పుబట్టారు

న్యూఢిల్లీ,మే22,(నిజంచెపుతాం) ఆపరేషన్ సిందూర్' తర్వాత పరిణామాలపై ట్రంప్ చేస్తున్న వాదనలను ప్రధాని ఎందుకు ఖండించడం లేదని ఆయన నేడు ప్రశ్నించారు.ఏఎన్ఐ వార్తా సంస్థతో జైరాం రమేశ్ మాట్లాడుతూ, "అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాను భారత్‌ను ఒప్పించి కాల్పుల విరమణకు మార్గం సుగమం చేశానని గత 11 రోజుల్లో దాదాపు 8 సార్లు చెప్పారు. అయినా, ఆయన మిత్రుడైన ప్రధాని మోదీ దీనిపై పెదవి విప్పడం లేదు. మన విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా మౌనంగానే ఉన్నారు. అమెరికా జోక్యం వల్లే కాల్పుల విరమణ సాధ్యమైందని అమెరికా విదేశాంగ మంత్రి చెబుతుంటే, ప్రధాని మోదీ గానీ, జాతీయ భద్రతా సలహాదారు..

➢మిగతా 11వ పేజిలో..


### ఛత్తీస్‌గఢ్‌లో
# మళ్ళీ ఎన్‌కౌంటర్...

### - పీడియా అటవీ ప్రాంతంలో ఇంకా కొనసాగుతున్న కాల్పులు

- బీజాపూర్‌లో ఐదుగురు మావోయిస్టులు హతం
- ఛత్తీస్‌గఢ్ లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు
- ఈ ఘటనలో ఐదుగురు మావోయిస్టులు మృతి!




ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. తాజాగా బీజాపూర్ జిల్లాలోని పీడియా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఇరువర్గాల మధ్య ఇంకా కాల్పులు జరుగుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




## పర్స్ కాదు ఫోనే..

వచ్చేవారం భారత్ లోకి మోటోరోలా కొత్త ఫోన్

- మే 28న భారత్‌లో మోటరోలా రేజర్ 60 విడుదల
- ఫ్లిప్‌కార్ట్ ద్వారా ప్రత్యేకంగా విక్రయం!
- మూడు ఆకర్షణీయమైన రంగుల్లో భారత వేరియంట్
- 8జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజ్‌తో రాక

# తెలుగు రాష్ట్రాలకు కృష్ణా జలాలు

- వేసవి అవసరాలకు తెలుగు రాష్ట్రాలకు నీటి విడుదల
- ఏపీకి 4, తెలంగాణకు 10.26 టీఎంసీలు కేటాయింపు
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఆదేశాలు జారీ
- శ్రీశైలం, సాగర్‌లో నీటి వినియోగానికి నిర్దిష్ట స్థాయిలు




మే22,(నిజం చెపుతాం) వేసవి దృష్ట్యా పెరుగుతున్న నీటి అవసరాలను పరిగణలోకి తీసుకుని, తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కృష్ణా జలాలను విడుదల చేయడానికి కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) నిర్ణయం తీసుకుంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వేసవి తాగునీటి అవసరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు 4 టీఎంసీలు, తెలంగాణ రాష్ట్రానికి 10.26 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు కేఆర్ఎంబీ ఉత్తర్వుల్లో పేర్కొంది.ఈ నీటి వినియోగానికి సంబంధించి ప్రాజెక్టులలో నీటిమట్టాలపై కూడా బోర్డు స్పష్టతనిచ్చింది. శ్రీశైలం జలాశయంలో 800 అడుగుల వరకు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 505 అడుగుల వరకు నీటిని వాడుకోవడానికి అనుమతించింది.

### తెలంగాణ కష్టాల్లో ఉంటే సీఎం రేవంత్ రెడ్డి
# గ్లామర్‌కే ప్రాధాన్యం



- సీఎం తీరు విపరీతం, ప్రాధాన్యాలు గాలికి, రాజకీయ నిజాయతీ శూన్యం
- 580 మంది రైతుల ఆత్మహత్యలు, పంట నష్టం పట్టించుకోని సీఎం
- అందాల పోటీలకు రూ.200 కోట్లు, ఖజానా ఖాళీ అంటూ ప్రచారం
- కాళేశ్వరంపై నోటీసులు కక్ష సాధింపు, కమీషన్ల కోసమేనని ఆరోపణ
- మిస్ వరల్డ్ బృందానికి చూపినవన్నీ బీఆర్ఎస్ కట్టినవేనన్న కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మే22,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం గ్లామర్ కార్యక్రమాలపై దృష్టి సారిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన విపరీతమైన ప్రవర్తన, పక్కదారి పట్టిన ప్రాధాన్యతలు, రాజకీయ నిజాయతీ లోపం కారణంగా రాష్ట్రాన్ని నడిపించడానికి అనర్హుడని కేటీఆర్ నేడు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆరోపించారు.జ"రేవంత్ రెడ్డి ప్రమాదకరమైన మానసిక స్థితి మల్టిపుల్ పర్సనాలిటీ డిజార్డర్‌తో బాధపడుతున్నారు. అందుకే ఒకే అంశంపై రోజుకో మాట మాట్లాడుతున్నారు" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 580 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, వర్షాలకు వరి ధాన్యం కొట్టుకుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇలాంటి సమయంలో మరణించిన రైతుల కుటుంబాలను పరామర్శించాల్సింది పోయి, రేవంత్ రెడ్డి నాలుగుసార్లు మిస్ వరల్డ్ కార్యక్రమాలకు హాజరయ్యారు. తెలంగాణకు ఇలాంటి ముఖ్యమంత్రి అవసరమా?"

# చెరుకుపల్లి లో కొనసాగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ

డిండి మే22 నిజంచెపుతాం : డిండి గుండ్ల పల్లి మండలం ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గోప్యానాయక్ ఆధ్వర్యంలో చెరుకుపల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో కొనసాగుతున్నది .తెలుగు,ఇంగ్లీష్,గణితం, పరిసరాల విజ్ఞానం విషయాలపై ఆర్పీలు ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్నారు. ఎఫ్. ఎల్. ఎన్ ఆకారం ఏర్పడేలా ఉపాధ్యాయులు కూర్చోవడం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.



# జూన్ 1వ తేదీన న కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**- చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడె రఘు**



సంస్థాన్ నారాయణపురం,జనగాం,మే22,(నిజం చెపుతాం):మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మునుగోడు క్యాంప్ ఆఫీసు నందు జూన్ 1వ తారీకు మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తల్లి కోమటిరెడ్డి సుశీలమ్మ,ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు అని చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోడె రఘు,పత్రిక సమావేశంలో తెలియజేశారు.ఇందులో భాగంగా 10 పదవ,12వ తరగతి అండర్ గ్రాడ్యుయేట్,డిప్లమా హోల్డర్,బి ఫార్మ,ఎం ఫార్మా,హోటల్ మేనేజ్మెంట్,డ్రైవర్స్,బీటెక్,ఎంటెక్,బిఎ,బిఎస్సి,బీకాం,పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివినటువంటి యువత యువకుల కోసం ఈ యొక్క మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారని లోడె రఘు,పత్రికా ముఖంగా తెలియజేశారు.

# డిండి చేయూత ఆధ్వర్యములో నోముల లింగమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయము అందజేతలి

డిండి మే 22, నిజంచెపుతాం : డిండి యువత చేయూత అనే నినాదం తో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఏదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పం తో ఈ 18 మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడటం జరిగింది అందులో భాగంగా నేడు నోముల లింగమ్మ గారు మరణించటం తో 10000 /- రూపాయలు వారి కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయం అందించడం జరిగింది పున్న దినేష్ బాదమోని శ్రీనివాస్ గౌడ్ఎ టి కృష్ణ, జబ్బు శ్రీశైలం గుర్రం రాకేష్, అబ్దుల్ ఖయ్యూమ్,కొంపల్లి వేణుగోపాల్,కొత్ర మధు, ఎం డి గౌస్ కటికర్ల లింగమయ్య మునగపాటి శ్రీను చింతపల్లి నరేష్ బికుమాండ్ల రంగయ్య నూకం అంజనేయులు బోల్లే శైలెష్ పులిగిల్ల శ్రీపతి రావురమేష్ గోల్డ్ మాడిసెట్టి సత్యం పాల్గొనడము జరిగింది



# మండల మహాసభను జయప్రదం చేయండి

**- సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి**



డిండి మే 22, నిజంచెపుతాం :జూన్ 10న,డిండి మండలంలోని ఖానాపూర్ గ్రామంలో నిర్వహించే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )డిండి మండల మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి తెలిపారు.బుధవారం రాత్రి ఖానాపూర్ గ్రామశాఖ మహాసభకు మండల కార్యదర్శి కనకాచారీ,సహాయ కార్యదర్శి తిప్పర్తి విజేందర్ రెడ్డి లు హాజరై మాట్లాడుతూ ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలందరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ఇవ్వాలని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను,ఆరు గ్యారంటీలను అమలు చేయాలనీ అన్నారు.సిపిఐ మండల మహాసభను ఖానాపూర్ గ్రామంలో నిర్వహించేందుకు పార్టీ కార్యవర్గం ఏకాభిప్రాయం తెలిపినందున మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ మహాసభ విజయవంతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,పార్టీ సభ్యులు తాటికొండ జమ్ములు, కొత్తగోళ్ళ జంగయ్య, దామోదరాచారీ, నిరంజన్, చిన్న జంగయ్య,తాటికొండ శ్రీను,హన్మంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్బంగా గోపాలపురంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

హుజూర్ నగర్ మే 22 నిజం చెపుతాం న్యూస్హనుమజ్జయంతి సందర్భంగా, సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం గోపాలపురం గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన, రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, హుజుర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, ఐ ఎన్ టి యు సిమండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి. చీకురి అంజయ్య, చీకురి మల్లికార్జున్,, కాల్వ వెంకటేశ్వర్లు, కొత్తూరు క్రాంతి, తదితరులు, పాల్గొన్నారు



# హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా సహస్రనామ పూజ

గరిడేపల్లి మే 22 (నిజం చెపుతాం) గురువారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలోని కాకతీయుల కాలం నాటి పురాతన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జన్మదినోత్సవం సందర్భంగా మామిడి పండ్లతో సహస్రనామ పూజ అంగరంగ వైభవంగా చేశారు. పూజ తదనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దాతలు తమ స్తోమకతకు తగినంత వరకు విరాళంగా ఇచ్చినారు. అలా విరాళంగా వచ్చిన డబ్బులతో అన్నదాన కార్యక్రమం ఘనంగా యువత ముందుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు, భక్తులు, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భారతదేశానికి ప్రత్యామ్నాయం సోషలిజం

**- ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్**

చౌటుప్పల్,మే22(నిజం చెపుతాం): భారతదేశానికి ప్రత్యామ్నాయ శక్తిగాసోషలిజమేనని, సోషలిజం ఆశయాల సాధన కోసం విద్యార్థి లోకం కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. గురువారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చందన హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా శిక్షణ తరగతులు రెండో రోజు ప్రపంచంలో సోషలిజం క్లాస్ ను కడిగళ్ల భాస్కర్ గారు బోధించారు.రెండో క్లాసును "మతం మతోన్మాదం" క్లాస్ ను గడ్డం వెంకటేష్ బోధించారు.క్లాస్ ప్రారంభ సూచికంగా భగత్ సింగ్,చేగువేరా చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ.... భారతదేశానికి ప్రత్యామ్నాయ శక్తిగా సోషలిజమేనని,భారత దేశంలో కులం,మతం పేరుతో రాజకీయం చేస్తే కొన్ని రోజులకే పతనమై పోవాల్సిందేనని ప్రపంచం మొత్తం యువత కూడా ఈరోజు సోషలిస్టు దేశాలైనటువంటి చైనా, వియత్నాం చుట్టూ తిరుగుతున్నారన్నారు. కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం తన పూర్తి అధికారాన్ని మతం పేరుతో అడ్డం పెట్టుకొని కాలం గడుపుతుందని, మతాల పేరుతో అడ్డుపెట్టుకొని తన రాజకీయాన్ని కొనసాగితోని ప్రయత్నం చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం కుప్పకూలే రోజులు దగ్గర పడ్డాయని, బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత మతాల మధ్య చిచ్చు పెడుతూ మన దేశాన్ని కూడా మతరాజ్యంగా చేయాలని కుట్రలు చేస్తున్నారు.భారతదేశం అనేది భిన్నత్వంలో ఏకత్వం మన దేశాన్ని మతకలహాలుగా సృష్టించాలని ప్రయత్నం చేస్తా ఉన్నది,మతం పేరు వాడుకుని దళితుల,మహిళల, కార్మికుల,విద్యార్థుల మీద దాడులు జరుగుతాయని,కేంద్ర ప్రభుత్వం తన ఏజెండను విద్యార్థి లోకంలో అమలు చేయడానికి నూతన



విద్యా విధానం తీసుకువచ్చింది.ఈ విద్యా విధానాన్ని వ్యతిరేకంగా విద్యార్థులకు పోరాడాలని అదేవిధంగా విద్యార్థులు స్వాతంత్రం,ప్రజాస్వామ్యం,సోషలిజ లక్షణాలు కలిగినటువంటి ఎస్ఎఫ్ఐ జెండాను తెల్లని చుక్కలు ఎర్రని చుక్క కాపాడడం కోసం నిరంతరంగా కష్టపడాలని,ఈ దేశంలో చదువుకున్న అందరికీ సమానమైనటువంటి విద్య ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం పోరాటాలు నిర్వహించాలని అదేవిధంగా అందరికీ సమానమైనటువంటి స్వాతంత్రం కోసం, బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై వ్యతిరేకంగా పోరాడాలని,ఈ దేశానికి ప్రత్యేకమైన శక్తిగా సోషలిజమే సాధించడం కోసం విద్యార్థులకు అందరు కూడా పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ,లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,జిల్లా సహాయ కార్యదర్శి తీగుల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్,మైసూర్ నరేందర్,జిల్లా నాయకులు గాయత్రి,వరుణ్,నందు,సాయి,సాయి,విక్రమ్ ప్రశాంత్ శివతదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా మహా అన్నదానం

**- సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకై ఎల్లప్పుడూ ముందుంటా%శీ**

**- మాజీ జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్**

మే 22 పాలకవీడు నిజం చెపుతా న్యూస్ పాలకవీడు మండలం బెట్టే తండ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమాన్ ఆలయంలో మాజీ జడ్పీటీసీ మాలోత్ బుజ్జి మోతిలాల్, మాజీ సర్పంచ్ మాలోత్ మోతిలాల్ నాయక్ ఆద్వర్యంలో ఆలయ పూజారి వెంకన్న ప్రత్యేక పూజలు జరిపించి అనంతరం వారి ఆద్వర్యంలో రెండువేల మంది భక్తులకు మహా అన్నదాన ప్రసాదం అందించారు.ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ.. దేశంలో అన్ని కులాల మతాల సాంప్రదాయాల గౌరవిస్తామని సర్వ మత సామరస్యానికై పాటుపడుతున్నామని, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అండతో మండలాన్ని అభివృద్ధి పరుస్తున్నామని ముఖ్యంగా మండల ఎత్తిపోతల పథకాలు సీసీ రోడ్లు సబ్స్టేషన్ నిర్మాణాలు



చేపడుతున్నామని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని,పంటలు సమృద్ధిగా పండాలని హనుమాన్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఎయిర్ పోర్ట్ అధికారి బాణోత్ సోమ్లు, కాంగ్రెస్ నాయకులు బండవత్ నగేష్, బండవత్ శ్రీను, నాని,కిషన్,నాగేశ్వర్రావు,శివాజీ,విక్రమ్,హతిరాం, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అభయాంజనేయస్వామి జయంతి ఉత్సవాలు

కోదాడ,మే 22 (నిజం చెపుతాం) కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం అభయాంజనేయస్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వర్ణ భారతి ట్రస్టు కోదాడ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ గౌరవ అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుర్రి గోపయ్య, వైస్ చైర్మన్ శిరం శెట్టి వెంకటేశ్వర్లు, కోశాధికారి వంగవీటి శ్రీనివాస్ రావు, ఆలయ సిబ్బంది. మరియు కాంగ్రెస్ నాయకులు మల్లు వెంకట్ రెడ్డి (జెసిబి), బొల్లి శెట్టి రాము, మల్లు నాగిరెడ్డి, మల్లు గోవింద్ రెడ్డి,



అవిరే వెంకటేశ్వర్లు, మరియు స్వర్ణ భారతి ట్రస్టు సభ్యులు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేక కార్యక్రమం





హుజూర్ నగర్ మే 22 నిజం చెపుతాం న్యూస్బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో హనుమాన్ జయంతి సందర్భంగా ఈరోజు క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి" వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును 22-05-2025 మంగళవారం సమయము ఉదయం 9-00 గంటలకు జరిగినది,ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, లిధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు బాల బోయిన వెంకటేశ్వర్లు. చింతకాయల అశోక్. గురవయ్య. వీరస్వామి. సైదులు. ముడుంబై లక్ష్మి. అనసూర్యమ్మ. పుష్ప. అరుణమ్మ. మరియు ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# హనుమాన్ జన్మదినోత్సవ సందర్భంగా సహస్రనామ పూజ

హుజూర్నగర్ మే 22 (నిజం చెపుతాం) గురువారం రోజు హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో వేచి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు హనుమాన్ జన్మదిన సందర్భంగా వైభవంగా జరిగినది పూజ తదనంతరం ప్రసాదములు కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి కళాసిక శ్రీనివాస్ దొండపాడు శ్రీనివాస్ రెడ్డి పెనుగొండ విశ్వేశ్వర రావు ఇరిగెల బ్రహ్మారెడ్డి కుందూరు అంజిరెడ్డి పెట్టిటీ సుబ్బయ్యఆలయ పూజారి భాను ప్రకాష్ శర్మ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంను విజయవంతం నిర్వహించినారు

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న శాసనమండలి సభ్యులు సిరికొండ మధుసూదనాచారి

### - బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి



భద్రాచలం మే 22 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ భద్రాద్రి సీతారామచంద్ర స్వామి దర్శనానికి విచ్చేసి రాముల వారి దర్శనం చేసుకున్న తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్ ప్రస్తుత శాసనమండలి సభ్యులు సిరికొండ మధుసూదనా చారి,టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి,స్వామివారి మూలవిరాట్ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అధికారులు స్వాగతం పలికారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మాని రామకృష్ణ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్,రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్ కొల్లం జయ ప్రేమ కుమార సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు. రామోజు రాముడు, తదితరులు ఉన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



భద్రాచలం మే 22 ( నిజం చెపుతాంన్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో బ్రిడ్జి సెంటర్ మరియు తాతగుడి సెంటర్ నందువేంచేసిఉన్నఅభయాంజనేయస్వామిఆలయం,దాసాంజనేయ స్వామి ఆలయంలో జయంతి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుహనుమంతుని దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ండాలనికోరారు. ఈకార్యక్రమంలోమండలనాయకులు,కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్




భద్రాచలం మే 22 (నిజంచెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల మండలం, చర్ల గ్రామంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద 29 కుటుంబాలకు క్షళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,మండలంలోని 29 కుటుంబాలకు 3,364,000/- కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల అధికారులు మరియు మండల నాయకులు సమన్వయంతో లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో. శ్రీనివాస్ డిటి,ముద్దరాజు పి.ఎస్.సి ఎస్. చైర్మన్.రవి మార్కెట్ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత





పాలేరు, మే 22 ( నిజం చెపుతాం న్యూస్) గట్టుసింగారం గ్రామంలో ఇటివలే అనారోగ్యంతో మరణించిన నంద్యాల వీరబాబు కుటుంబాన్ని వ రా మ ర్శిం చి , బా ధి త కుటుంబానికి రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు అందిస్తోన్న ఆర్థిక సహాయంలో భాగంగా రూ. 10,000/- పదివేల రూపాయలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాట్ల సత్యనారాయణ, నెల్లూరి వీరభద్రం, చుండు వీరారెడ్డి, దార పాపారావు, మునిగంటి రాములు, వాకా సుధారాణి, గుడిపల్లి రాధాకృష్ణ, ఎండీ పాషా,బత్తుల గురవయ్య,రెడ్డెబోయిన సింహాద్రి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**- పాత నేరేడుచర్ల హనుమాన్ దేవాలయం నుంచి.**
**- భారీగా సాగిన హనుమాన్ శోభాయాత్ర.**
**- భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి.**
**- పట్టణంలోని ఆలయాల్లో ప్రత్యేక హనుమాన్ పూజలు నిర్వహించిన భక్తులు.**






నేరేడుచర్ల, మే 22( నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారంఘనంగానిర్వహించారు. నేరేడుచర్ల పట్టణం పాత నేరేడుచర్ల శ్రీ ఆంజనేయస్వామి ఆలయం, విద్యానగర్ శ్రీ కోదండ రామాలయం,శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయం శ్రీ కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నిర్వహించారు.పాత నేరేడుచర్ల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నేరేడుచర్ల పట్టణ పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ బజరంగ్ బలి కి జై నినాదాలతో కాషాయ ధ్వజాలు చేత పట్టి వందలాది బైక్ లతో హనుమాన్ ర్యాలీ నిర్వహించారు. పాత నేరేడుచర్ల శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ విద్యానగర్ శ్రీ కోదండ రామాలయం, శివాజీ నగర్ శ్రీ రామాలయం,పట్టణంలోని నూతన శ్రీ కోదండ రామాలయం,, రామాపురం రామాలయం, నరసయ్య గూడెంశ్రీ ఆంజనేయస్వామి ఆలయం,శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయం, హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయం, శ్రీ విజయ దుర్గ దేవి అమ్మవారి ఆలయం, పట్టణ లో రామాలయం, పాత రామాలయం, లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రధాన సెంటర్ కి చేరుకున్నారు. కాషాయ జెండాలు చేత బూని ఆనందతాండవంతో శ్రీ ఆంజనేయ స్వామి వేడుకలు నిర్వహించారు ..ఈ కార్యక్రమంలో కొణతం చిన్న వెంకటరెడ్డి, కొణతం కృష్ణారెడ్డి, కొణతం సత్యనారాయణ రెడ్డి, చల్లా శ్రీలత రెడ్డి సరికొప్పుల నాగేశ్వరరావు,యారవ సురేష్, కొణతం ఆదిరెడ్డి,కొణతం లచ్చిరెడ్డి, కొణతం నాగిరెడ్డి, , , బచ్చలకూరి ప్రకాష్, రాచకొండ రామకోటేశ్వరరావు, రాచకొండ నాగ మాధవరావు,సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, దొండపాటి సంజీవరెడ్డి బాల వెంకటేశ్వర్లు, జింకల భాస్కర్, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి చిన్న పల్లి శ్రీనివాస్, యామిని వీరయ్య నీలా శ్రీనివాస్, రమావత్ పాండు నాయక్, ఇంజమూరి రాములు, గజ్జల కోటేశ్వరరావు, సంకల మద్ది మధు రెడ్డి సైదులు గౌడ్ జనార్ధన్ మచ్చ శ్రీను, రవీందర్ రెడ్డి దేవి రెడ్డి నాగిరెడ్డి రాము, వాసు గరినే సతీష్ నోముల క్రాంతి, సైదిరెడ్డి, రఘు రెడ్డి, భరత్ గౌడ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వంటెద్దు నరసింహారెడ్డి పలు కుటుంబాల పరామర్శ





హుజూర్ నగర్ మే 22 నిజం చెపుతాం న్యూస్ ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి మరణించిన నర్సింగ్ ధనమూర్తి కుటుంబాన్ని హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటామని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధన మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు.మరియు కారు యాక్సిడెంట్ ప్రమాదానికి గురై గాయాల పాలైన పదవ వార్డ్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు జడ అంజి యాదవ్ని కలిసి పరామర్శించి మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు ,బి ఆర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ సీనియర్ నాయకులు డాక్టర్ కే ఎల్ ఎన్ రెడ్డి గారు, రామిశెట్టి రాము, కోలపూడి చంటి పారేపల్లి నరసింహారావు, ఎస్.కె రహీమా బేగం పొనుగుపాటి ఉష జక్కుల వెంకటేష్, బుర్ర నరేష్ పొనుగుపాటి విజయ్, ఎస్కే ముస్తఫా ,ఇర్ఫియా తదితర నాయకులు పాల్గొన్నారు

# ప్రారంభానికి సిద్ధంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్..

### - నూతన భవనాన్ని పరిశీలించిన మాజీ సర్పంచ్ జోగు సరోజినీ పిచ్చిరెడ్డి



గరిడేపల్లి మే 22 (నిజం చెపుతాం)ఎస్ సి కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరగటం చాలా ఆనందంగా ఉందని, పొనుగోడు తాజా మాజీ సర్పంచ్ జోగు సరోజినీ పిచ్చిరెడ్డి అన్నారు. గురువారం రోజు పొనుగోడు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఆమె పరిశీలించి, ఆమె మాట్లాడుతూ గరిడేపల్లి మండల పరిధిలోని ఎక్కడలేని విధంగా పొనుగోడు గ్రామంలో తను సర్పంచ్ గా ఉన్న సమయంలో అప్పటి ఎంఎల్ఏ శానంపూడి సైదిరెడ్డి ఎంఎల్ఏ సీడీపీ ఫండ్స్ నుండి ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనానికి పది లక్షల రూపాయలు నిదులు కేటాయించారని, అట్టి నిధులతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం చేయడం జరిగిందని, భవనం నిర్మాణం నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా, పూర్తి నాణ్యతతో నిర్మాణం జరిపినట్లు ఆమె తెలియజేశారు. తక్కువ సమయంలో నిర్మాణం చేపట్టినా అందుకు సహకరించిన గ్రామ యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అతి త్వరలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్టు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందిపాటి పెద్ద వెంకటయ్య, పంగ రాజు, నందిపాటి సైదులు, నందిపాటి కళ్యాణ్, కుర్రి భిక్షం, నందిపాటి భిక్షం, ఆదూరి ముసిలి, కుర్రి శివ, చిటికెల ప్రభుదాసు, కుర్రి వెంకన్న, ఆదూరి కిరణ్, చిటికెల ప్రేమకుమార్, చిటికెల రాహుల్, చిలక రవి, చిటికెల ప్రణీత, తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడి రేసులో తెల్లం నరేష్...



భద్రాచలం మే 22 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అధ్యక్షుల ఎంపికకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేసులో ఆ పార్టీ సీనియర్ యువ నాయకుడు తెల్లం నరేష్ డాక్టర్ తెల్లం వెంకట్రావుకు దరఖాస్తు అందజేశారు. తెల్లం నరేష్ విద్యార్థి దశ నుంచే అనేక ఉద్యమాలలో విద్యార్థి సంఘాలలో నాయకుడిగా విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేయడం జరిగింది. మండల స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అనేక పదవులు చేపట్టి ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ శిక్షణ కలిగిన సైనికుడిగా పార్టీ ఏ బాధ్యతలు అప్పజెప్పిన విజయవంతంగా పనిచేసిన చరిత్ర కలిగిన వ్యక్తి తెల్లం నరేష్. టి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ మీద అనేక రకాలైనటువంటి కుట్రలు పన్నుతూ, కాంగ్రెస్ పార్టీని ఇబ్బందులకు గురి చేసే క్రమంలో పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీ సిద్ధాంతాలను, పార్టీ కార్యక్రమాలను భుజాన వేసుకొని అనేక పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి తనవంతుగా కృషి చేశాడు. దుమ్ముగూడెం మండలానికి చెందిన వ్యక్తిగా సుపరిచితుడు. ప్రజా సమస్యలను తన వంతుగా తీర్చేందుకు కష్టపడి లా చదువుకొని చట్ట పరిధిలో ప్రజలకు న్యాయం చేసేందుకు ప్రయత్నం చేయడం గర్వించదగ్గ విషయం. విద్యావంతుడు, విద్యార్థి దశ నుంచి అనేక పోరాటాలు చేసిన అనుభవం కలిగిన వ్యక్తి, సమస్యలపై నిరంతరం పోరాడే యువకుడు యువ నాయకుడు తెల్లం నరేష్ ని దుమ్ముగూడెం మండల అధ్యక్షుడుగా ఎంపిక చేయగలిగితే కాంగ్రెస్ పార్టీకి మండలంలో ఎదురులేకుండా బలమైన శక్తిగా ఎదిగే అవకాశం పుష్కలంగా ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొడెం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పార్టీ పరిశీలకులు యువనాయకత్వాన్ని ప్రోత్సహించే క్రమంలో తెల్లం నరేష్ ని దుమ్ముగూడెం మండల పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక చేస్తే సమంజసంగా ఉంటుంది.

## మండల వ్యాప్తంగా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



జూలూరుపాడు, నిజం చెపుతాం న్యూస్ మే, 22: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , జూలూరుపాడు మండలం, హనుమాన్ జయంతి సందర్భంగా మండల వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ నెలకొంది. తెల్లవారుజాము నుంచే ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుని ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయాల వద్ద అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామికి ఉదయం విశేష అభిషేకాల తో పాటు, పూజలు యజ్ఞాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రభుత్వ పతాకాలను అందిపుచ్చుకోవాలి





**- తెల్లం వెంకట్రావు,భద్రాచలం ఎమ్మెల్యే**

చర్ల మే22(నిజం చెపుతాం)ప్రభుత్వ పతాకాలను పేదలు అందిపుచ్చుకోవాలని భద్రాచల నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు.గురువారం చర్ల మండలం గల తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అర్హులైన 29 కుటుంబాలకు 3,364,000 రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందించాలని ఇందుకు ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదింటి ఆడబిడ్డలు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, డీటి ముద్దరాజు ,చర్ల పిఎసిఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్,చర్ల మార్కెట్ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్,మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు లో మత్తు మాఫియా - యువత భవిష్యత్తుకు బ్రేకులు

**- గంజాయి మత్తుకు బానిసలవుతున్న యువత %-% అధికారుల కన్నుగప్పిన నల్లబిజినెస్**

**- ఆదివాసీ నాయకులు, పినపాక ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి ఊకె ముద్దరాజు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి బీ మే 22 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో ఊకె ముద్ధరాజు మాట్లాడుతూ, మణుగూరు వీధుల్లో పొంగుతున్న మత్తు వాసన వెనుక ఎందరో యువతవిష్యత్తులుభస్మమవుతున్నాయని,గంజాయి మత్తుకు బానిసలుగా మారిన ఈ తరం, తల్లిదండ్రుల కలలను, సమాజ ఆశలను మట్టికరిపిస్తోందని,గంజాయి వినియోగం రోజు రోజుకు పెరిగిపోతుందని,చదువు మానేసి మత్తులో మునిగిపోయిన యువత తక్కువ సమయంలో డబ్బు సంపాదించాలనే ఆశతో దొంగతనాలు, నేరాలకు పాల్పడుతున్నారన్నారు.తెలంగాణ ప్రభుత్వం యాంటీ డ్రగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేసినప్పటికీ మణుగూరు ప్రాంతంలో దాని ప్రభావం కనిపించకపోవడం ఆందోళనకరం. పోలీసులు, ఇంటెలిజెన్స్, టాస్క్ ఫోర్స్ ఎస్ బి (స్పెషల్ బ్రాంచ్)అధికారులు ఏం చేస్తున్నారు? మత్తు పదార్థాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి అనే ప్రశ్నకు ఇప్పటివరకు సమాధానం లేదు. వారు మాట్లాడుతూ చిన్నపాటి నాయకులు, కొన్ని రాజకీయ నాయకుల సన్నిహితుల హస్తం కూడా ఈ వ్యవహారంలో ఉందనే అనుమానాలు వ్యాపిస్తున్నాయన్నారు. వాళ్ల బ్యాంక్ అకౌంట్లపై, బంధువుల అకౌంట్లపై నిఘా పెడితే ఎన్నో నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని యువత మత్తులో మునిగిపోవడం రాష్ట్ర భవిష్యత్తుకు ఒక ప్రమాద ఘంటిక అని అన్నారు. ఇది అధికారుల జోక్యం లేకుండా ఆగదు. మణుగూరులో గంజాయి మాఫియాపై తీవ్ర స్థాయిలో దర్యాప్తు చేసి, నేరస్తులను శిక్షించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పంచముఖి హనుమాన్,18 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం నిజం చెపుతాం న్యూస్ మే, 22: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా లింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో హనుమాన్ జయంతి సందర్భంగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శ్రీ పంచముఖ హనుమాన్ 18 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముందుగా శ్రీ ఉమా లింగేశ్వర స్వామి ఆలయంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరికీ హనుమాన్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంజనేయస్వామి కృపా కటాక్షాలు అందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. పార్టీలకతీతంగా గ్రామస్తులందరూ కలిసికట్టుగా గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఆ దేవుని కృపా కటాక్షాల వల్ల నన్ను ఎమ్మెల్యేగా చేసిన, ప్రజలందరికీ రుణపడి ఉంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి





చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, జూలూరుపాడు మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, మాజీ ఎంపిటిసి మధు,కాంగ్రెస్ నాయకులు రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, డాక్టర్ చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సంపూర్ణ అక్షరస్యత కై కృషి చేద్దాం





తలమడుగు మే 23(నిజం చెపుతాం ప్రతినిధి ) ప్రతి ఒక్కరు సంపూర్ణ అక్షరాస్యత సాధించే విధంగా కృషి చెయ్యాలని మండల విద్యాధికారి వెంకట్ రావ్ తెలిపారు గురువారం స్థానిక వసుందర మండల సమాఖ్య భావనము లో గ్రామ సంఘాల ప్రతినిధులు గ్రామ సంఘాల అసిస్టెంట్ లతో కలసి సమావేశం నిర్వహించారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సెర్ప్ మహిళా సంఘాల గ్రూపు సభ్యులకు మరియు గ్రామ సంఘాల అసిస్టెంట్ లకు అవగాహన కల్పించడానికి సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది అని గ్రామ సంఘం అసిస్టెంట్ లు డోర్ టు డోర్ సర్వే చేసి నిరక్షరష్యులు అయినా మహిళలను గుర్తించలని ఆలా గుర్తించిన పది మందికి ఒకరి చొప్పున విద్య బోధన చేసి మూడు నెలల తర్వాత వారికి ఒక పరీక్షను నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుంది అలాగే పదో తరగతి లోపు డ్రాప్స్ గా మిగిలిపోయిన వారిని పదవ తరగతి మరియు ఇంటర్ పాస్ గాని వారికి తెలంగాణ ఓపెన్ హై స్కూల్ ఓపెన్ ఇంటర్ ద్వారా ఎన్రోల్మెంట్ చేసి పరీక్షలకు సిద్ధం చేసి వారిని ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి మరియు ఇంటర్ పాస్ అయ్యే విధంగా చేసి తద్వారా సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శేఖర్ ఏపిఎం చంద్రశేఖర్ సిసిలు ఆనంద్ రెడ్డి రమేష్ బాపూరావ్ స్వామి మండలంలోని అన్ని గ్రామల సంఘాల ప్రతినిధులు గ్రామ సంఘాల అసిస్టెంట్లు సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు

# హాస్పిటల్ లలో షెల్టర్ హోమ్స్ నిర్వహణకు సేవా సంస్థలు ముందుకు రావాలి...

**- డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి...**



గండిపేట్, మే (22 నిజం చెపుతాం): జిహెచ్ఎంసి ఖైరతాబాద్ జోనల్ మెహిదీపట్నం సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ హాస్పిటల్ లలో షెల్టర్ హోమ్స్ నిర్వహణకు ఆసక్తి కలిగిన వారు మెహిదీ పట్నం సర్కిల్ 12, కార్యాలయంలో పని వేళలలో సంప్రదించాలని మెహిదీపట్నం సర్కిల్ ఉప కమిషనర్ సురేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిహెచ్ఎంసి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో రెడ్ హిల్స్ లోని నీలోఫర్ దవాఖానా, ఎసీ గార్డ్స్ లో గల మహావీర్ హాస్పలలో నిర్వహించబడు రోగుల సహాయక కేంద్రాల ( షెల్టర్ హోమ్స్) నిర్వహణకు ముందుకు వచ్చే సేవా సంస్థల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఈ రోగి సహాయక కేంద్రాల నిర్వహణకు ఆసక్తి కలిగిన సేవా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, నెహ్రూ యువకేంద్రాలు, మెహిదీ పట్నం సర్కిల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. సర్కిల్ కార్యాలయంలో ని యుసిడి సెక్షన్ లో పని వేళలలో సంప్రదించి మే నెల 30 వ తేధీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర సమాచారం కోసం 7673971144 పోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఘనంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం...

గండిపేట్, మే 22 (నిజం చెపుతాం): జియాగూడ లోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవం లో ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఫౌండర్ ట్రస్ట్ ఎస్టీ చారి, ప్రధాన అర్చకులు శ్రీనివాస రంగనాథ చార్యులు, శేషాచార్యులు, బద్రి చార్యులు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

**నేడే స్వామివారి రథోత్సవం ఊరేగింపు...**

స్వామివారి రథోత్సవ ఊరేగింపు కార్యక్రమం శుక్రవారం సాయంత్రం కొనసాగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ రథోత్సవ కార్యక్రమం దేవాలయం నుంచి పురాణాపూల్ చౌరస్తా వరకు భారీ ఊరేగింపు కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు.



# కలెక్టరేట్ లో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు.

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 22 (నిజం చెపుతాం)దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయుడు ఎం.భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతికి, ముఖ్యంగా దళిత మహిళల విద్యాభివృద్ధికి భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషి అపూర్వమన్నారు. ఆయన స్థాపించిన బాలికల పాఠశాలలు, విద్యాసంస్థలు దళితులకు వెలుగుల పతాకంగా నిలిచాయని కొనియాడారు. మహనీయుల జయంతులను అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని, వారి ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. వీటి ద్వారా యువతలో సమాజ సేవా స్ఫూర్తి పెంపొందుతుందని



అభిప్రాయపడ్డారు. వర్మ ఆశయాలను నెరవేర్చే దిశగా చొరవ చూపాల అదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అభివృద్ధి శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, శంకర్, మోహన్ సింగ్, నరసింహ రెడ్డి, దళిత సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన మహిళలకు రుణం అందించాలి

**- తలమడుగు మండల సమాఖ్య సమావేశం లో పాల్గొన్న ఎంపీడీఓ**

**- ఇందిరమ్మ ఇళ్ల అర్హతలు గల సభ్యురాలికి రుణన్ని అందించాలి - ఎంపీడీఓ**

**- సభ్యులకు అవసరం అయినా రుణ ప్రణాళికలు సిద్ధం చెయ్యండి : ఏపీఎం శేకేర్**

తలమడుగు మే 23( నిజం చెపుతాం ప్రతినిధి): మహిళా సంఘం లో ఉండి అన్ని అర్హతలు గల సభ్యురాళ్లకు ప్రభుత్వం తెలిపిన విధంగా ఇందిరమ్మ ఇళ్లకు లక్ష రూపాయల సహాయాన్ని లోన్ రూపంలో లో అందించాలని ఎంపీడీఓ శేకేర్ అన్నారు గురువారం స్థానిక మహిళా సమాఖ్య భవనం లో ఏర్పాటు చేసిన మహిళా సంఘాల ప్రతినిధుల సమావేశం లో ఏపీఎం శేకేర్ తో కలసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో గల సంఘాల ప్రతినిధులు గ్రామ సంఘాల అసిస్టెంట్లు అన్ని అర్హతలు గల సభ్యులను పరిశీలించి ఇందిరమ్మ ఇళ్ల లో ఎంపిక అయినా సభ్యులకు లక్ష రూపాయల లోన్ అందించే విధంగా



చూడాలని ఆలా అన్ని అర్హతలు ఉన్న మహిళల జాబితాను సిద్ధం చేసి త్వరిత గతిన అందించాలని ఆదేశించారు అలాగే ఏపీఎం శేకేర్ మాట్లాడుతూ చిన్న సంఘాలు గ్రామ సంఘాలు బలోపేతం చెయ్యాలని సభ్యులకు అవసరం అయినా లోన్ ప్రణాళికలను సిద్ధం చెయ్యాలని తెలిపారు ఈ కార్యక్రమం లో సీసీ లు గ్రామ సంఘాల ప్రతినిధులు వీవోఏలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జన్నారం, మే 22, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ జన్నారం యూత్ మండల్ ప్రెసిడెంట్ పేరం శ్రీనివాస్ కోరారు.గురువారం ఆయన మాట్లాడుతూ రెండూ,మూడు రోజులుగా మండలంలో భారీ వర్షాలు పడుతున్నాయి అన్నారు.తడిసిన విద్యుత్ స్థంబాలను తాకితే షాక్ వచ్చే ప్రమాదం ఉందని,చిన్నారులను అటువైపు వెళ్లకుండా చూడాలని ఆయన తల్లిదండ్రులను కోరారు.వర్షాలు తగ్గేవరకు ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.నదులు,వాగులు,కాలువల వంకల వైపు వెళ్లద్దని ఆయన కోరారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే రవాణా చెయ్యాలి



జన్నారం, మే 22, (నిజం చెపుతాం న్యూస్):– జన్నారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం తూకం వేసి వెంటనే రవాణా చేయాలని మాజీ ఏ.ఎం.సి డైరెక్టర్ తేజావత్ భరత్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిన పంటను కొనుగోలు కేంద్రానికి తరలించగా క్వింటాలుకు 5 కిలోల ధాన్యం అదనంగా తూకం వేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రవాణా చేయకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం పూర్తిగా తడిచిపోయి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ప్రభుత్వం వెంటనే ధాన్యం తూకం వేసి రవాణా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# “ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత”



ఇచ్చోడ నిజం చెపుతాం న్యూస్ 22 : ఇచ్చోడ మండలంలోని అడేగాం( బి) గ్రామంలో శబరిమాత ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో అడేగామ (బి) గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అధ్యాపక సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ పాల్గొన్నారు. శబరిమాత విగ్రహానికి పూజలు నిర్వహించి అమ్మవారి పల్లకి సేవలో ఊరేగింపులో బలరాం జాదవ్ గారు పాల్గొన్నారు.శబరిమాత రామభక్తురాలిగా మంచి పేరు ప్రఖ్యాతలు గడించారని అన్నారు. ఆడేగాం (బి) గ్రామస్తులు శబరిమాత ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కడదారపు సుభాష్ భాస్కర్,మేకల రవి ,గ్రామ సర్పంచ్ సుభాష్ మరియు ఎంపీటీసీ ఎంపిటి, గ్రామంలో ఉన్న శబరిమాత భక్తులందరూ భారీ ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది .

# ‘అంగన్వాడి కేంద్రంలో చోరీ’

ఇచ్చోడ నిజం చెపుతాం న్యూస్ మే 22: ఇచ్చోడ మండల కేంద్రంలోని గేర్జం గ్రామంలో బుధవారం రాత్రి దొంగతనం జరిగింది. దొంగలు అంగన్వాడి కేంద్రం తాళాలు పగలగొట్టి లోపల ఉన్న 50 కిలోల కందిపప్పు పసుపు ప్యాకెట్స్, వంట నూనె ప్యాకెట్స్, పిల్లలకు ఇచ్చే పౌష్టికాహార ,బస్తాలను వెతికెళ్లారు. దాదాపు రూపాయలు 30 వేల నుండి 40 వేల పైగా విలువైన వస్తువులు తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నెంబర్ల మార్పు...

శేరిలింగంపల్లి, మే 22 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నెంబర్లు మారినట్లు, ప్రజలు దీన్ని గమనించాలని మాదాపూర్ ఏ ఈ. సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. –8712468968

**ఏ డి ఈ. ఆపరేషన్ జూబ్లీహిల్స్ 8712468951**

**ఫ్యూజ్ ఆఫ్ కాల్ మాదాపూర్ ప్రాంతం 8712469024.**

# జర జాగ్రత్త... వాహనదారులు



ఇచ్చోడ మే 22( నిజం చెపుతాం న్యూస్ ) ఇచ్చోడ మండలంలోని గేర్జంలోని వంతెన రోడ్డు భారీగా కొరతకు గురైంది. వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని, భయాందోళనకు గురవుతున్నారు . ఈ రహదారి కొతవల్ల ఏర్పడిన గుంతలను పుడ్చకుండా వదిలేశారని, అలాగే వెంటనే చర్యలు తీసుకోవాలని వాహనదారులు మరియు ప్రజలు అధికారును కోరుతున్నారు.

# ప్రమాద భరితంగా మారిన రాయికుంట ప్రధాన రహదారి



జన్నారం, మే 22, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయతీలో గల రాయికుంటకి వెళ్లే ప్రధాన రహదారి మరి అధ్వానంగా తయారయింది.రోడ్డు సాంక్షన్ అయినా గాని రోడ్డు వేసే నాధుడు లేక రాయికుంట గ్రామానికి వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఒక్క వర్షం పడిందంటే చాలు పట్టపగలు కూడా రోడ్డు మీద నుంచి నడుద్దాం అంటే చుక్కలు చూసే పరిస్థితి ఆ జనాలది.ప్రభుత్వం మారి సంవత్సర కాలం పూర్తి అయిన రోడ్డు తీరు మారలేదు అని ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయించాలని రాయికుంట ప్రజలు వేడుకుంటున్నారు.

# అనుమతుల పేరిట యదేచ్చగా అక్రమ మట్టి దందా

**- పగలు, రాత్రి తేడా లేకుండా మట్టి రవాణా చేస్తున్న సిసిసి నస్పూర్ మట్టి మాఫీయా**

**- గతంలో జిల్లా కలెక్టర్ అదేషానుసారం జెసిబి లు సీజ్ చేసినా**

**- భయపడని మట్టి మాఫీయా**

**- సమాచారం అందించిన పట్టించుకోని మైనింగ్ ఏడి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 22 (నిజం చెపుతాం)జైపూర్ మండలం రామారావు పేట గ్రామంలో ఓపెన్ కాస్ట్ సమీపంలో విచ్చలవిడిగా మట్టి తవ్వకాలు చేపట్టి మట్టిని అమ్ముకుంటూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. మంచిర్యాల జిల్లాలోని పలు గ్రామాలకు తరలించడమే కాకుండా జైపూర్ మండల పరిధిలో వెంచర్లకు అధిక ధరలకు అమ్ముతున్నారు. ఎవరికి అనిపించకుండా ఉన్న ప్రాంతం అవడంతో మట్టి దళారులు రెచ్చిపోతున్నారు. వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ భారీ లోతుతో రెండు నుండి నాలుగు,ఐదు మీటర్ల వరకు జెసిబి సహాయంతో మట్టిని తవ్వుతూ లారీలలో తరలిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. వెంచర్ల యజమానులతో బేరం కుదుర్చుకొని ఒక ట్రిప్పుకు 3000 రూపాయల నుండి 5 వేల రూపాయల వరకు అమ్ముచున్నారు .గతంలో కూడా వందల ఎకరాలలో తవ్వకాలు చేపట్టారు అదేవిధంగా జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి మట్టి అనగానే రామారావు పేట గ్రామం గుర్తు వచ్చేలా వ్యవహరిస్తున్నారు గ్రామాలలో ఉండే చెరువులు మరియు కుంటలు లాగా తవుచున్నారు ప్రభుత్వ అధికారులు మరియు మైనింగ్ అధికారులు ఇచ్చే క్యూ మీటర్లు కొంత అయితే తవ్వకాలు వేల క్యూ మీటర్లు ఉంటున్నాయి ఈ



విధంగా మట్టి దందా జరుగుతున్న ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టుగా ఉండడం వలన ప్రజలలో పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి ఇప్పటికైనా దానిపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆరోపిస్తున్నారుం

# రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు...

**- ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.**

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 22 (నిజం చెప్పుతాం)నిన్న కురిసిన భారీ వర్షం కారణంగా ఖానాపూర్ మార్కెట్‌యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షంతో ధాన్యం తడవడంతో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధిక తూకం తో కొనుగోళ్లు జరిపితే సంబంధిత నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం శుభ్రపరిచి, ఎండబెట్టే ఏర్పాట్లు చేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంఎల్ఏ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, వర్షాలతో ధాన్యం తడవడం బాధకరమని, కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పూర్తిగా రైతుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. అధిక తూకాలు వేయడం, తక్కువ ధరలకు కొనుగోలు చేయడం వంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్‌యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో



అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, సివిల్ సప్లై డి ఎం సుధాకర్, తహసీల్దార్ సుజాత, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 22(నిజం చెపుతా%శీ%)గురువారం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఆమే సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ, అమలు పురోగతిపై అధికారులతో చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, బేస్ మెంట్, స్లాబ్ తదితర పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో రైతులకు ఎరువులు, విత్తనాలు సమయానికి అందించేందుకు ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులు నిబంధనల మేరకు పూర్తయ్యేలా చూడాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి పనిదినాలు కల్పించాలని సూచించారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని అన్నారు. మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాల ప్రజలకు రవాణా సౌకర్యం, త్రాగునీరు, విద్యుత్ తదితర అభివృద్ధి పనులకు అటవీ శాఖ అనుమతులు వెంటనే మంజూరుచేయాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను నిరంతరం కొనసాగించాలని, రోడ్ల మరమ్మత్తులు వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. కడెం ప్రాజెక్టు నిర్వహణ, భారీ వర్షాలు, వరదల వలన లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలనీ సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వారి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ, రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు శాసన సభ్యులు మాట్లాడుతూ, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలులో నిర్లక్ష్యం తగదన్నారు. ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ప్రతి శాఖ వ్యవహరించాలని, బాధ్యతతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో



అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి నాగిని భాను, ఆర్డిఓ రత్న కళ్యాణి, సిపిఓ జీవరత్నం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖల ఇంజనీర్లు అశోక్ కుమార్, శంకరయ్య, విట్టల్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో తలెత్తే సమస్యలకు నిర్మల్ పోలీస్ శాఖ సన్నద్ధత

**- జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 22 (నిజం చెపుతాం)రాబోవు వర్షాల ప్రభావంతో జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా, పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు నిమిత్తం ఈ రోజు జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ సాయుద దళ ముఖ్య కార్యాలయం లో గల ఫ్లడ్ రిలీఫ్ కొరకు ఉంచిన సామగ్రిని తనిఖి చేయటం జరిగింది. జిల్లాలో భారీ వర్షాల కారణంగా కడెం, స్వర్ణ, గడ్డన్న ప్రాజెక్టులు దాదాపు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరు కునే అవకాశం ఉంటుంది. గత సవత్సరం గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయి . భారీ వర్షాలతో జిల్లాలని లోతట్టు ప్రాంతాలు జలమయం అయినపుడు వారిని కాపాడేందుకు జిల్లాలో ఎయిర్ బోర్డ్స్, లైవ్ జాకెట్స్, ట్యూబ్స్ మరియు రోప్ అన్నిటిని సిద్ధం చేయటం జరిగింది. జిల్లాలో అనుకోని విపత్తులు ఏర్పడినప్పుడు ప్రాణహాని కలవకుండా వారిని సులువుగా కాపాడటం కోసం అన్ని చర్యలు తీసుకోవటం కోసం ముందస్తుగా సంబంధిత అధికారులతో తనిఖీ నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... నిర్మల్ జిల్లాలో అతి భారీ వర్షాల వల్ల వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు ఎయిర్ బోర్డ్స్, లైవ్ జాకెట్స్, ట్యూబ్స్ మరియు రోప్ వస్తువులు పోలీస్ శాఖ వారికి చాలా అవసరం కాబట్టి అట్టి వాటిపై ఈ నెలలో పోలీస్ సిబ్బంది కి నిష్ణాతుల చేత శిక్షణ ఇవ్వటం జరుగును అని చెప్పారు. గతంలో 70 మందికి శిక్షణ ఇవ్వటం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెల్పినారు. వివిధ ప్రాంతాలలో చిక్కుకున్న వారిని పోలీస్ వారు వారి ప్రాణాన్ని పణంగా పెట్టి రోప్ తో, లైవ్ జాకెట్ తో రిస్క్ చేసి కాపాడటం కోసం ఈ శిక్షణ ఎంతో అవసరం అని సూచించారు. మన వద్ద ఉన్న ఎయిర్ బోర్డ్స్ సులువుగా, సిబ్బందికి కష్టం కలగకుండా వారిని కాపాడవచ్చును అన్నారు. గత సవత్సరం వచ్చిన వరదల నష్టాలను దృష్టిలో ఉంచుకుని మరియు రాబోవు వర్షాల దృష్ట్య అందరు పోలీసు అధికారులు



సమాయత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాంనిరంజన్, రమేష్, అర్.ఎస్.ఐ లు రవి కుమార్ , రాజ శేఖర్, సాయి కృష్ణ, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు శివంగి టీం తదితరులు పాల్గొన్నారు

# రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు

**- మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి,**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 22 (నిజం చెపుతాం)రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి, ఆత్మ చైర్మన్ కొండ్రు రాంరెడ్డి అన్నారు. నిర్మల్ రూరల్ మండలం వెంగ్వాపేట్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయశాఖ అధికారులతో కలిసి గురువారం సందర్శించారు. రైతులతో మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. వెంటనే అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం తడిసిపోయిందని వెంటనే తూకం వేసి రైస్ మిల్లర్లకు తరలించాలని కోరారు. అవసరాన్ని బట్టి మరో కేంద్రాన్ని ఏర్పాటు చేసి వెనువెంటనే దాన్యం తరలించేందుకు



ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందులో ఏడీఏ విద్యాసాగర్, ఏవో వసంత్ రావు తదితరులున్నారు.

# ఉక్కపోత నుండి ఉపశమానం..

**- మండలం లో రికార్డ్ స్థాయిలో కురిసిన వర్షం**
**- కొన్ని చోట్ల పొంగిన వాగులు**
**- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతంగం**

తలమడుగు మే 24 ( నిజం చెపుతాం ప్రతినిధి ): ఉక్కపోత తో అల్లాడుతూ సతమతం అవుతున్న ప్రజలను వరుణుడు కరుణించాడు బుధవారం గురువారం రెండు రోజులు వర్షం కురవడం తో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది గురువారం మధ్యాహ్నం నుండి ఒక 8 సెంటి మీటర్ల రికార్డు స్థాయిలో వర్షం కురిసింది మండల కేంద్రం తో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో వర్షం పడడం తో ప్రజలు రైతులు ఆనందం వ్యక్తం చేశారు సుంకిడి గ్రామ సమీపంలో గల భీమాన్న వాగు వర్షానికి పొంగి పోర్లింది దింతో కొన్ని గంటల పాటు అటుగా వచ్చే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచి పోయాయి అయితే జొన్న



రైతులకు మాత్రం ఈ వర్షం కంటి మీది కునుకు లేకుండా చేస్తుంది ఇంకా జొన్నలు అమ్ముడు పోని రైతులు పంటను కాడుకోవడానికి శతవిధాలుగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు వర్షానికి పంట తడవడం తో ఎం చేసేది పాలుపోక సతమాతమవుతున్నారు రైతులు

# హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 22 (నిజం చెపుతాం)రామాంతపూర్ శ్రీనగర్ కాలనీ లో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఈ సందర్భంగా మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభ తో స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం ఆలయ మండపంలో పరమేశ్వర్ రెడ్డి కి ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారుఈ సందర్భంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువాతో ఘనంగా





సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనందరావు,రాజమౌళి,పరివేద,వెంకటేశ్వరరావు,యాదగిరిరెడ్డి, రామబ్రహ్మం,రాజా మల్లు, పిచ్చయ్య చౌదరి, బాల స్వామి, సందీప్.జంగా రెడ్డి, పెంటయ్య,జలీల్ పాషా,శ్రీకాంత్ యాదవ్,నామ్ రాజిరెడ్డి,ఉపేందర్ రెడ్డి, ముత్యాల జంగయ్య సతీష్ గౌడ్, సందీప్,భాస్కర్శాగా శ్రీధర్, శంకర్ అరుణ్ సాయి జంగయ్య సత్యనారాయణ,మల్లేష్, అంజయ్య, నరేష్, నరసింహ రెడ్డి,శివ.పాల్గొన్నారు


# అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజ లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 22 (నిజం చెపుతాం) హనుమాన్ జయంతి సందర్భంగా ఎన్ జి ఆర్ ఐ హబ్సిగూడ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయస్వామి ఆశిస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజల పైయి ఉండాలని ఆకాంక్షించారు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, ఈ కార్యక్రమం లో ఈఓ వెంకన్న ,సల్లా రాజీ రెడ్డి,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,దేవాలయ కమిటీ సభ్యులు బికుమల్లా అంజయ్య గుప్తా ఈగ అంజనేయులు,తుమ్మల దేవి రెడ్డి వర్కాల మదన్ గౌడ్ ,ధర్మేంద్ర నాయక్ అమరేశ్వరి రాఘవేందర్ పాల్గొన్నారు,



# హజ్ యాత్రకు వెళ్తున్న మైనారిటీ నాయకులు మహమ్మద్ ఇక్బాల్





**- పూలమాల తో సత్కరించి శుభకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 22 ( నిజం చెపుతాం )మీర్పెట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని డైమండ్ హిల్స్ కాలనీ నుండి హజ్ (పవిత్ర స్థల సందర్శన) యాత్రకు వెళ్లనున్న మైనారిటీ నాయకులు మహమ్మద్ ఇబ్బాల్ ను కలిసి పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి డైమండ్ హిల్స్ కాలనీవాసులు హబీబుద్ధిన్ స్థానిక నాయకులు నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్‌కు రూ.5.60 కోట్ల నిధులు మంజూరు

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసినకార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 22 (నిజం చెబుతాం)ఉప్పల్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రూ.5.60 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఉప్పల్ గాంధీనగర్‌లోని రాజీవ్ కల్యాణ మండపం బ్యాలన్స్ పనికి రూ.85 లక్షల నిధులు మంజూరు.ఉప్పల్ గాంధీనగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ.87 లక్షల నిధుల మంజూరు. వెయిటింగ్ హాల్, పాత్‌వే, ఇతర మైనర్ మరమ్మతులను చేయనున్నారు.ఉప్పల్ శాంతినగర్ శ్మశానవాటిక అభివృద్ధి, మరమ్మతు పనులకు రూ.90 లక్షల నిధుల మంజూరు. ఈ నిధులతో వెయిటింగ్ హాల్, ప్రహారీగోడ నిర్మాణాలు, ఇతర మైనర్ మరమ్మతులను చేయనున్నారు.ఉప్పల్ వెంకటేశ్వర కాలనీ, సత్యనగర్, శాంతినగర్‌లలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.50 కోట్ల నిధులు మంజూరు.ఉప్పల్‌హిల్స్, శ్రీసాయికాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.90 లక్షల నిధులు మంజూరు. డివిజన్‌లోని ఇతర కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణాలకు రూ.58 లక్షల నిధుల మంజూరు. ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేసింది, మీరు చేసే సాయం.. ఎప్పటికీ మరిచిపోదీ ఉప్పల్ గడ్డ అని అన్నారు

# ముదిరాజ్‌ల అభినందన సభను విజయవంతం చేయండి

నారాయణపేట జిల్లా ప్రతినిధి మే 22 ( నిజం చెపుతాంనారాయణపేట జిల్లాలో ఈ నెల 27 న జిల్లా కేంద్రంలో ముదిరాజ్ విద్యార్థులకు,ఉద్యోగులకు మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మెపా నారాయణపేట జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ నాయుడు ముదిరాజ్ , ముదిరాజ్ పట్టణం అధ్యక్షుడు బాపన్ గేరి వెంకటయ్యా ముదిరాజ్ , మత్స్య పారిశ్రామిక సహకారసంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్ ముదిరాజ్, మోపా లీగల్ అడ్వైజర్ ఆకుల బాలప్ప ముదిరాజ్ , ఉపాధ్యక్షుడు గోవింద్ రాజు ముదిరాజ్ , గౌరవ అధ్యక్షులు జూల్ వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కావలి రాజు ముదిరాజ్, సలహా దారుడు మరాఠి నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ...ఈనెల 27 నాడు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే అభినందన సభ లో 240 మంది 10 వ తరగతి,ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,అలాగే ఇటీవల ఉద్యోగాలు సాధించిన 60 మంది ఉద్యోగులకు ముదిరాజ్ పెద్దలచే నారాయణపేట అభినందన ఫంక్షన్ హాలు లో సన్మానం, సత్కారం చేయబడునని అన్నారు. ముదిరాజ్ పరంగా విద్యా పరంగా చదువపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమం ద్వారా ప్రతిభ కలిగిన




విద్యార్థులకు ఉన్నత విద్య పై ప్రొఫేసర్ మురళీ మనోహర్ తో అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. ముదిరాజ్ ల సమక్షంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ముదిరాజ్ లు పాల్గొని విజయవంతం చేయాలని ఈ ప్రేస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. విద్య ఉద్యోగ సాధికారత కోసం ముదిరాజ్ యువకులకు ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. అధిక సంఖ్యలో జిల్లా ముదిరాజ్ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సిపిఐ పార్టీ మేడిపల్లి మండల 4వ మహాసభ

**- మండల కార్యదర్శిగా రచ్చ కిషన్ ఏకగ్రీవ ఎన్నిక**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 22 ( నిజం చెపుతాం)మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరా నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల 4వ, మహాసభ నిర్వహించడం జరిగినది. ఈ మహా సభ రచ్చ కిషన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహాయ కార్యదర్శి జి దామోదర్ రెడ్డి ఉమామహేష్ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె లక్ష్మీలో హాజరవ్వడం జరిగినది. జిల్లా సహాయ కార్యదర్శిలు జి దామోదర్ రెడ్డి ఉమా మహేష్ లు మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేద ప్రజల ప్రక్షాను నిలబడుతూ ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులను కర్షకులను వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న 100 సంవత్సరాలు నిండిన ఏకైక పార్టీగా భారత కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి చేసి వేలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత చరిత్ర కమ్యూనిస్టులది అన్నారు. భగత్ సింగ్ నగర్ గుడిసెలలో పేదల ఇళ్లపై రెవెన్యూ అధికారులు వానలకు కూలిన గుడిసెలు వాటిని మరమ్మతులు చేసుకుంటే రెవెన్యూ అధికారులు వెళ్లి వారిపై చర్యలు తీసుకుంటున్నారని అలాంటి చర్యలు మానుకోవాలని తెలియజేశారు. భూ కబ్జాదారులు చేస్తున్న కబ్జాలను చూసి చూడనట్టు వదిలేసి పేద ప్రజలు 20 సంవత్సరాల నుంచి వేసుకున్న గుడిసెలను మరమ్మత్తులు చేసుకుంటే వాటిపై చర్యలు తీసుకోవడం మానాలని కోరారు. మేడిపల్లి మండల నూతన కమిటీ ఎన్నికమేడిపల్లి సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా రచ్చ కిషన్ సహాయ కార్యదర్శిగా సిహెచ్ మాధవి, జి నాగరాజు లను ఎన్నుకోవడం జరిగింది. కౌన్సిల్ సభ్యులుగా జె లక్ష్మి, కే ప్రమీల, మహాలక్ష్మి, దండు రమేష్, మాచర్ల కనకయ్య, భూతం ఐలయ్య, రచ్చ శ్యామ్, నర్సమ్మ, ఉప్పల కొమురయ్య, బాపరాజు, దండు మదర్, భూతం నరేష్, రమతారా, లక్ష్మమ్మ, ఎం విజయ్, నాగమణి, ఎండి అన్వర్, జ్యోతి, సోమయ్య, సైదులు, తమన్నా, మాధవ్, ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగినది.

# శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలోఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 22 (నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని జీవన్ ఫంక్షన్ హాల్ దగ్గర నూతనంగా నిర్మించిన శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి దేవాలయంలో గురువారం రోజు శ్రీ కట్టమైసమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం వారు అక్కడ ఏర్పాటు చేసిన హొమ యజ్ఞం పూజ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారితోపాటు దారం శంకర్ సెట్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జీవన్ సెట్, బాల్ రెడ్డి,లక్మన్,శ్రీకాంత్



తదితరులు పాల్గొన్నారు.

# పేట వైస్ ఎంపీపీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 22 (నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గం శంకరంపేట్ (ఆ) మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ రమేష్ గారి జన్మదిన సందర్భంగా గురువారం నిర్వహించిన వేడుకల్లో పాల్గొని వారిచే కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్,మాజీ జడ్పీటిసి నరసింహారెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్ నాయకులు సుభాష్, వెంకట్ రెడ్డి,రాజు (ఎన్ఆర్ఐ) తదితరులు ఉన్నారు.



# జహీరాబాద్ లో సీఎం పర్యటన సభ స్థలాన్ని ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**- జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కర్**
**- జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 22 (నిజం చెపుతాం)సీఎం సభ స్థలాన్ని ఏర్పాట్లను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర వైద్యరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి,నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా పరిధిలోని జహీరాబాద్ నియోజకవర్గనికి నేడు 23 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జహీరాబాద్ నియోజకవర్గంలోనీ కేంద్రీయ విద్యాలయం, శ్రీ మహాత్మా బసవేశ్వర స్వామి వారి నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు కావున ఇట్టి కార్యక్రమా వివరాలు సభ స్థలాన్నీ పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర వైద్యరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్, సంగా రెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి,నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, వారితో పాటు పిసిసి సభ్యులు శ్రీనివాస్,రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రాష్ట ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ ఫహీం, చంద్ర శేకర్ మాజీ మంత్రి, ఉజ్వల్ రెడ్డి,తదితర అధికారులు పాల్గొన్నారు

# కర్రెగుట్టలో నక్సలిజం స్థావరాలు...

నక్సలిజం పేరుతో వేలాదిమంది అమాయక అగ్రవర్ణ ప్రజలను చంపి రక్తం తాగిన నరరూప రాక్షసులే నేడు కర్రెగుట్టలో కాలగర్భంలో కలిసిపోతున్నారు తెలంగాణ పల్లెల్లో పట్టణాలలో అగ్రవర్ణాలు అరాచకబాదులని గ్రామాలలో పట్టుకొమ్మల్లాగా ఉన్న కుటుంబాలను చిన్న భిన్నం చేసి నేడు గ్రామాలను దిక్కుతోచని స్థితిలో నెట్టేశారునేడు అన్నమో రామచంద్ర అని నెత్తి నోరు కొట్టుకున్న నక్సలైట్లను పట్టించుకునే వారు లేరు ఎక్కడెక్కడ కమ్యూనిస్ట్ ఉందో అక్కడక్కడ ఇస్లాం, క్రిస్టియానిటి చాపకింద నీరులాగా పెరుగుతూ వుంటుంది.ఉదాహరణకు: రష్యా, చైనా, కేరళ, మాక్సిమం నార్త్ ఈస్ట్ స్టేట్స్ ఆఫ్ ఇండియా ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ కూడా. కమ్యూనిస్ట్ అన్నలు, దేశం కోసం పోరాడుతున్నారో లేదా ఉగ్రవాదం పెంచడం కోసం పనిచేస్తున్నారో అర్థం కావటం లేదు.ఎందుకు.మీరే ఆలోచించండి.తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టలు ప్రాంతం దట్టమైన అడవులు, కొండలతో నిండిన 60 కి.మీ. పొడవు, 5-20 కి.మీ. వెడల్పు గల భూభాగం. ఇది సుమారు 1200 చ.కి.మీ. దశాబ్దాలుగా ఇది మావోయిస్ట్ ల కంచుకోట. ఈ ప్రాంతం వారు సురక్షిత దుర్భేద్య స్థావరంగా ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రాంతంలో నక్సలైట్లు శిక్షణ, వ్యూహ రూపకల్పన, ఆయుధ తయారీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పోలీసు బలగాలు కానీ అధికారులు కానీ ఆ ప్రాంతాలకు వెళ్లి సురక్షితంగా తిరిగి వచ్చే అవకాశాలు తక్కువ. యుపిఏ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా దేశంలో నక్సలిజమే పెద్ద శాంతి భద్రతల సమస్య అని ప్రధాని మన్మోహన్, హోమ్ మంత్రులు చిదంబరం, సుశీల్ షిండే,పలుసార్లు ప్రకటించి గట్టి చర్యలు తీసుకున్నారు. కానీ, యుపిఏ-1 ప్రభుత్వం కమ్యూనిస్ట్ పార్టీలు మీద ఆధారపడటం తో నక్సల్ మీద చర్యలు పెద్దగా తీసుకోలేకపోయారు. కానీ, యుపిఏ-2లో కొంచెం గట్టి చర్యలు తీసుకున్నారు. పలువురు నక్సల్స్ ఎన్కౌంటర్ లలో మరణించారు. పలువురు అర్బన్ నక్సల్స్ అయిన వరవర రావు, గద్దర్ వంటి వారి మీద కేసులు పెట్టి అరెస్టు లు కూడా చేశారు. అయినా, కాంగ్రెస్ లో రాహూల్ వంటి వారు పరోక్షంగా అర్బన్ నక్సల్ తో సంబంధాలు నెరిపారు.మోదీ ప్రభుత్వం వచ్చాక ఈ సమస్య పై మరింత దృష్టి పెట్టి దేశాన్ని నక్సల్ రహిత దేశంగా చేసి నక్సల్ బాధిత ప్రాంతాల్లో భారీ ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టే దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టి కొంత వరకు విజయం సాధించింది. అధికారిక లెక్కలు ప్రకారం 2014లో 126 నక్సల్ ప్రభావిత జిల్లాలు ఉంటే ప్రస్తుతం అవి 18 కి తగ్గాయి. అలాగే అతి తీవ్రంగా ప్రభావం ఉన్న 35 జిల్లాల నుండి ఇవి 6 జిల్లాలకు తగ్గాయి.నక్సల్ పోరులో ఒక తీవ్ర చర్యగా నక్సల్ చెరలో ఉన్న 1200 చ.కి.మీ విస్తీర్ణం గల కర్రెగుట్టలు ప్రాంతాన్ని ప్రభుత్వం నక్సల్ చెర నుండి విడిపించడానికి "ఆపరేషన్ కాగర్" (ఆపరేషన్ కగారు) అనేది బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పాటిలింగ్ నేతృత్వంలో సి ఆర్ పి ఎఫ్, కోబ్రా, డిఆర్ జి, ఎస్ టి ఎఫ్ , ఛత్తీస్‌గఢ్ పోలీసులు ఏప్రిల్ చివర నుండి మే నెల వరకు మొత్తం 21 రోజులు నిర్వహించి మే 14న ఆపరేషన్ ముగిసినట్లు ప్రకటించారు. ఆ ప్రాంతం నక్సల్ చెర నుండి బయటపడింది అని చెప్పడానికి సూచనగా ఇక్కడ గుట్టలపై భారతీయ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ దాడిలో 38 మంది నక్సల్స్ ప్రాణాలు కోల్పోగా చాలా మంది తెలంగాణా వైపు పారిపోయినట్లు, కొందరు లొంగిపోయి నట్లు తెలుస్తోంది. మళ్ళీ వీరు వెనక్కి వచ్చి ఆ ప్రాంతాలు స్వాధీనం చేసుకునే అవకాశం ఇవ్వకుండా భద్రతాదళాలు అక్కడ ఫార్వార్డ్ పోస్ట్స్ ఏర్పాటు చేశారు. ఈ ఆపరేషన్ మీద యధావిధిగా మన వామపక్షాలు, ప్రజాసంఘాలు గట్టి నిరసన తెలిపారు. అయితే, ఈ గ్రూపులు నక్సల్ మీద చర్యలను వ్యతిరేకించడం లో ఆశ్చర్యం లేదు. కానీ, జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ నాయకుడు రాహుల్ కూడా నక్సల్స్ పై చర్యలు వ్యతిరేకించే వారితో కలుస్తున్నాడు.ఈ క్రింది సంఘటనలు చూడండి:౧1 మార్చి 2025 %- చీప్రూవీ% సమావేశం 5 సంవత్సరాల తర్వాత హైదరాబాద్‌కు తిరిగి వచ్చింది. పాత వామపక్ష నెట్‌వర్క్‌లు తిరిగి కలిశాయి. ఈ ఎన్ ఏ పి ఎం (నేషనల్ అల్లీయన్స్ అఫ్ పీపుల్ మూవ్మెంట్) అనేది 1992లో మేధాపాట్కర్ నేతృత్వంలో మొదలైన వామపక్ష భావజాల సంస్థల నెట్ వర్క్ ఫెడరేషన్ వంటిది)౧14 మార్చి 2025 %-% తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రొఫెసర్ జి హరగోపాల్‌ను కుల-జనగణన ప్యానెల్‌కు నియమించింది. ఇతను పూర్తిగా మావోయిస్టుల సానుభూతి పరుడు అని అందరికి తెలుసు౧18 మార్చి 2025 %-% సిపిఐ నిర్వహించిన కార్యక్రమంలో, ఈ హరగోపాల్ కేంద్రం యొక్క నక్సల్ వ్యతిరేక డ్రైవ్ అయిన ఆపరేషన్ కాగర్‌ను యధావిధిగా ఖండించారు.౧28 ఏప్రిల్ 2025 %-%



హరగోపాల్ నేతృత్వంలోని "శాంతి సంభాషణ కమిటీ"తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లోజ్డ్ డోర్ సమావేశం నిర్వహించారు. నక్సల్ సమస్య ను శాంతి భద్రతల సమస్య గా కాక సాంఘిక సమస్యగా చూడాలి అని రేవంత్ అన్నారు. (కాంగ్రెస్ యూపీఏ కేంద్రంలో అధికారంలో ఉంటే నక్సల్ సమస్య శాంతి భద్రతల సమస్య, అదే కేంద్రం లో ప్రతిపక్షంలో ఉంటే సామాజిక సమస్య)నక్సల్స్ తో కేంద్రం సంప్రదింపులు జరిపేటట్లు చూడమని ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు రేవంత్ రెడ్డిని కోరారు.౧3 మే 2025 %-% తెలంగాణ ప్రభుత్వం హరగోపాల్‌పై మరియు ఇతరుల పై ఉన్న యు ఏ పి ఏ కేసులను ఉ పసంహరించుకునేటట్లు చూస్తామని హామీ.౧9 మే 2025 %-% "కోఆర్డినేషన్ కమిటీ ఫర్ పీస్ (సీసీపీ)" ప్రతినిధులు అయిన హరగోపాల్ %ఽ% కో. రాహుల్ గాంధీని కలిసి నక్సల్ వ్యతిరేక చర్యలను వ్యతిరేకించాలని మావోయిస్టులతో చర్చలు ప్రారంభించాలని కోరారు. రాహుల్ గాంధీ ఈ సమస్యను కాంగ్రెస్ నాయకత్వంతో చర్చించి, తెలంగాణ ప్రభుత్వంతో శాంతి చర్చలను ప్రారంభించేందుకు మద్దతు ఇవ్వడానికి అంగీకరించినట్లు సీసీపీ తన నివేదికలో పేర్కొంది.ఇదీ దేశ అంతర్గత భద్రత విషయంలో కూడా రాహుల్ గ్రూప్ వైఖరి.జాతీయ భద్రతా విషయం లో కూడా ఒక స్థిరం లేని కాంగ్రెస్ వైఖరి గురించి అంటే కేంద్రంలో అధికారం లో ఉంటే ఒక లాగా ప్రతిపక్షం లో ఉ ంటే ఒక లాగా వ్యవహరిస్తూ ఉండటం

**సేకరణ ఆనంద అనుదీప్**
**జర్నలిస్ట్**

# నిరుపేద మహిళకు ఆశ్రయము కల్పించిన ఉప్పల్ పోలీసులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 22 (నిజం చెపుతాం) గురువారం ఉదయం సుధీర్ బాబు ఐపీస్ అప్రమత్తతతో, ఉప్పల్ పోలీసులు హనుమ సాయి నగర్‌లోని ఆపదలో ఉన్న పద్మ అనే నిరుపేద మహిళకు వెంటనే సహాయం చేశారు. జాగ్రత్తగా గౌరవంగా, ఆమెను అబ్దుల్లాపూర్‌మెట్‌లోని అలేటి ఆశ్రమానికి తరలించారు, అక్కడ ఆమెకు ఆశ్రయం కల్పించారు సమాజంలో అత్యంత



దుర్బలమైన వారిని రక్షించడానికి సేవ చేయడానికి మా చట్ట సంస్థల అచంచలమైన నిబద్ధత పౌరుల బృందం యొక్క త్వరిత చర్య మానవీయ విధానాన్ని అభినందించారు. మన సీపీ సర్ నాయకత్వంలో, రాచకొండ పోలీసులు అందరికీ భద్రత, గౌరవం సేవ కోసం నిలుస్తారు,మేము చట్టాన్ని అమలు చేయడమే కాదు - మేము మానవత్వానికి అండగా నిలుస్తాము అని అన్నారు,

# చిలకేశ్వర ఆలయంలో అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు, గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 22 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్ లో చిలకేశ్వర గుట్టపైన గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలోఅభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు, జయంతోత్సవం ఎంతో అంగరంగ వైభవంగా, కన్నుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి బండారి నీలం రెడ్డి, కార్పొరేటర్ సాయిజెన్ శేఖర్,వివిధ పార్టీల రాజకీయ నాయకులు, కాలనీల అధ్యక్షులు, చిలకనగర్ వాసులు, యువత, అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఈరెల్లి రవీందర్ రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, రాచలూరి రామకృష్ణ, సంతోష్ రెడ్డి, తిరుమలేష్, మున్నా, కన్నా, రాజు, రవీందర్, గిరి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు



# హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 22 (నిజం చెపుతాం) చిల్కానగర్ డివిజన్లోని ఎన్జీఆర్ఐ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ముఖ్యంగా వారి ఆశీస్సులు కేసీఆర్ పై బండారి కుటుంబ సభ్యులపై ఉ ండాలని వేడుకున్నారు కార్యక్రమంలో ఈవో కడలి వెంకన్న ,ఆలయ ప్రధాన అర్చకులు రవీంద్ర శర్మ ,జూనియర్ అసిస్టెంట్ పెద్దిగారి శ్రీకాంత్ ,అర్చకులు సంతోష్ శర్మ ,శ్రీకాంత్ శర్మ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దిపేట్



ప్రశాంత్, ఏదుళ్ళ కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ఫోటో బాలు,ముద్దం శ్రీనివాస్ యాదవ్,శ్యామ్,బంటి గౌడ్ మొదలగువారు పాల్గొన్నారు

# పేదలకు సంక్షేమ ఫలాలు అందడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## - జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మునిగేలా రాజు:

తంగళ్లపల్లి, మే 22, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి ప్రారంభించిన అధికారులు, నాయకులు మండలంలో మొట్ట మొదటి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి శ్రీకారం, ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి లబ్ధిదారుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నేతలు .ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం అందిస్తోందని, నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామన్నారు. ఇళ్ల నిర్మాణంలో నిధుల మంజూరుకు లబ్ధిదారులు అధికారులు, దళారులను ఆశ్రయించ వద్దని స్పష్టం, లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను చేపట్టి పనులను వేగవంతం చేసి ఇందిరమ్మ ఇంటి కలను సాకారం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూముల పేరిట దోపిడీకి తెర లేపారని, ప్రజా ప్రభుత్వంలో



అటువంటి వాటికి తావు లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, ఈ కార్యక్రమంలో మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ గుగ్గిళ్ల రాములు పంచాయతీ సెక్రెటరీ సమీర్, ఎండి హనీఫ్, గడ్డమీది శ్రీనివాస్, సుంచుల కిషన్, సిరిసిల్ల దేవదాస్, బాలరాజు, అంజయ్య, పురుషోత్తం, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ రావు పల్లి లో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం న్యూస్) మే 22నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి గ్రామంలో గురువారం రోజున ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేసిన పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్ నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్ట అధ్యక్షులు మల్లికార్జున్ వీరు అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో గరీబు వాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన మని మరియు ప్రభుత్వం చెప్పిన ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి మాజీ సర్పంచ్ పండరి నర్సింహపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి మరియు జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జగన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ గౌడ్ వంచసాయిరెడ్డి సుబ్బురి పండరి గోవిందు సాయి రెడ్డి ఆర్ల కిరణ్ వడ్ల విజయ్ సుబ్బురి



శివకుమార్ గైని సునీల్ గోగుల రాజారాం రాజ బోయిన సాయిలు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్నారు

# భాస్కర్ గౌడ్ ఆద్వర్యంలో కెటిఆర్ సేన కమిటీ ఏర్పాటు:

తంగళ్లపల్లి, మే 22, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్లా జిల్లా తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో కెటిఆర్ సేన మండల అద్యక్షుడు భాస్కర్ గౌడ్ ఆద్వర్యంలో కెటిఆర్ సేన గ్రామ కమిటీని నియమిండం జరిగింది. ఈ కమీటీలో భాగంగా అద్యక్షునిగా వేముల నరేష్, ఉపాధ్యక్షునిగా గడ్డం కిరణ్, ప్రధాన కార్యదర్శిగా వేముల కిషన్, కార్యదర్శిగా శ్యామల ప్రశాంత్, సలహదారునిగా వేముల వెంకటేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ మెర్గు తిరుపతి, కొషాదికారిగా గోవింధు నాగయ్య, మెర్గు శేఖర్, మామిడాల రాజుని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కెటిఆర్ సేన మండల అద్యక్షుడు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా పాలన అని చెప్పి పర్సెంటేజ్ ల పాలన చేస్తూ జనాలను పక్క దోవ పట్టించే విధంగా నేడు తెర మీదకి ఏదోక సాకు పెట్టుకొని విష ప్రచారం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ది చెప్పే రోజు అతి దగ్గరలోనే వుంధని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకె గర్వ కారణమని, ఎవరెన్ని నాటకాలు చేసిన అధర్మం పైన ధర్మం ఎపుడూ గెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీ లోకి చేరిన మెరుగు శేఖర్ ని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ఉపాయద్యక్షులు మామిడాల విజయ్, రేగుల రాజు,



ప్రధాన కార్యదర్శి తౌటి శివ కృష్ణ, మామిడాల ఉమాశంకర్, సీనియర్ నాయకులు అల్వాలా సాయిరాం, సాదుల భాస్కర్, వేముల శ్రీనివాస్, జక్కని రమేష్, వేముల సాగర్, సదానందం, రవి, నర్సయ్య, అంబదాస్, మాదాసు సత్యం, చిట్యాల నర్సయ్య,హామీరుగుహాశేఖర్ తధితరులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్ ను దూషిస్తూ ట్రోల్ చేస్తున్న వ్యక్తులపై హైదరాబాద్ సైబర్ క్రైం డిసిపి కి పిర్యాదు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 22 (నిజం చెపుతాం) సామాజిక ఉద్యమనేత శాసనమండలి సభ్యులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డా. అద్దంకి దయాకర్ పై వివిధ సామాజిక మీడియాల ద్వారా అసభ్యపదజాలంతో దూషిస్తున్న కొందరి వ్యక్తులపై మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఈరోజు హైదరాబాద్ లో సైబర్ క్రైం డీసీపీ డి. కవితను కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. అద్దంకి దయాకర్ పైన వాట్సప్, ఫేస్బుక్, యూట్యూబ్ లలో కొందరు పనిగట్టుకొని అసత్యపు ప్రచారాలతో ట్రోల్స్ చేయడమే కాకుండా, పరుష పదజాలంతో దూషిస్తున్నారని పేర్కొన్నారు. వారిపై ఛట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలుపడమైనది.సైబర్



క్రైమ్ ఫోలీసులను కలిసిన వారిలో మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి భైరి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రవికాంత్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మహేందర్, మంచినీల హరి, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తులకు పండ్లు, మినరల్ వాటర్ పంపిణీ

## - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ మే 22 (నిజం చెబుతాం)దాతల సహకారంతో హనుమాన్ దీక్ష తీసుకుని కొండగట్టుకు హనుమాన్ జయంతి సందర్భంగా పాదయాత్రగా వెళ్లే స్వాములకు చల్లని మినరల్ వాటర్ మరియూ అరటిపండ్లు అందించడం జరిగిందని ఇట్టి కార్యక్రమానికి సహకారం అందించిన దాతలకు ట్రస్టు



నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ రవీందర్, మహమ్మద్ అబ్దుల్ రఫిక్ పాత సంతోష్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, వొడ్యాల వేణు వనపర్తి కరుణాకర్, పిన్నింటి హనుమాండ్లు, జిల్లా రమేష్, రాజేశం, దెబ్బేటి ప్రవీణ్, చేకుర్తి నవీన్, మాడిశెట్టి రమాదేవి గోపీ దంపతులు పాల్గొన్నారు.

# సబ్సిడీలో జిలుగు విత్తనాలు...

**- రైతులు వినీయోగించు కోవాలి:**
**- మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు స్వరూప తిరుపతి రెడ్డి:**





తంగల్లపల్లి, మే 22, (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మహిళా విఓ భవన్లో జిలుగు విత్తనాల పంపిణీ కేంద్రాన్ని ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వం, ఇట్టి కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు స్వరూప తిరుపతి రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సంధర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ ఈ విత్తనాల ఎరువు రూపంగా ఉపయోగ పడి, పంట దిగుబడి పెరుగుతుందని, ప్రజా పాలనలో రైతులకు ఈ విత్తనాలు సబ్సిడీ అందివ్వడం జరుగుతుందని, రైతులు వినియోగించు కోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కమిటీ ఉపాధ్యక్షుడు నేరెళ్ల నరసింహ గౌడ్, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, ఏపీ ఎం చంద్రయ్య, ఏవో సందీప్, శ్రీకాంత్ గౌడ్, మహేందర్, కవిత, శోభా, డిపార్ట్ మెంట్ అధికారులు నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.

# స్తంభంపల్లి సాయిబాబా ఆలయాన్ని సందర్శించిన శివ సాయి దత్తపీఠాధిపతులు

వేములవాడ మే 22 (నిజం చెపుతాం)వేములవాడ స్తంభం పెల్లి సాయిబాబా గుడిలో సద్గురువారం సందర్భంగా శ్రీశ్రీశ్రీ దేవదాసు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనేకమంది భక్తులు సాయిబాబా వారిని దర్శించుకోవడం జరిగింది.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగాశ్రీ శ్రీ శ్రీ దేవదాసు స్వామి వారు మాట్లాడుతూ ప్రతి గురువారము ప్రత్యేక పూజలు సాయిబాబా వారికి నిర్వహిస్తామని అలాగే అన్నప్రసాద వితరణ కూడా చేస్తామని శ్రీ శ్రీ శ్రీ దేవదాసు స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ రెడ్డి, కర్ణాకర్, లక్ష్మీపతి గౌడ్, గణేష్, రాములు, రామకృష్ణ, యాదగిరి, పాల్గొన్నారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది.ఆలయ విస్తరణ కార్యక్రమంలో భక్తులు సహాయ సహకారాలు అందించాలని భక్తులను కోరారు ఈ కార్యక్రమంలో



శ్రీశ్రీశ్రీ గంగాధర నందాది స్వామి, శ్రీశ్రీశ్రీ అనసూయ మాత, శ్రీశ్రీశ్రీ రామానంద గిరి స్వామి, శ్రీశ్రీశ్రీ దేవదాసు స్వామి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంజన్న స్వాములతో నిండిపోయిన రాజన్న ఆలయం

వేములవాడ మే 22 (నిజం చెపుతాం)హనుమాన్ జయంతి సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది.స్వామివారిని దర్శించుకొని హనుమాన్ మాల ధరించిన భక్తులు కొండగట్టుకు బయల్దేరారు. 6:50 %జూఎ% వరకు సుమారు 45వేల 328 మంది భక్తజనం దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన కోడె మొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసి సిబ్బందిని అప్రమత్తంగా ఉంచారు.




# రాజీవ్ యువ వికాసం అమలు అవ్వాలి

**- అధికారుల సమీక్ష సమావేశంలలో ఎమ్మెల్యే మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 22 (నిజం చెపుతాం)గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి దరఖాస్తులను పరిశీలించాలని,అర్హత గల ప్రతి ఒక్కరికి యువ వికాస పథకం లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన వారికి సూచించారు.ప్రతి గ్రామం నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలన్నారు అందులో కేటగిరి వైజ్ గా విభజించి విచారిస్తే సులభంగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.నిరుద్యోగ యువతీ యువకులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం 6600 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, జిల్లా



మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఉమాదేవి, బీసీ కార్పొరేషన్ అధికారి పాండురంగ రావు, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బీచుపల్లి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,శారదా రెడ్డి దంపతులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 22 (నిజం చెపుతాం)గురువారం బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పేద పండితులు దంపతులిద్దరికీ వేద ఆశీర్వాదం ఇచ్చారు.బీచుపల్లి ఆంజనేయ స్వామి ఎంతో మహిమాన్వితుడని కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా స్వామివారిని సేవించుకుంటారని వేద పండితులు వివరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి పెబ్బేరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు



వెంకట్రాములు, నాయకులు సురేందర్ గౌడ్ రంజిత్ కుమార్, యాపర్ల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

ఏటూరు నాగారం నిజం న్యూస్ మే 22:ఏటూరునాగారం మండలంలోని క్రాస్ రోడ్ లో శ్రీ శ్రీ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం లొ తెల్లవారు జాము నుంచి ఆలయాలకు చేరుకొని ఆంజనేయస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు మరియు అభిషేకాలు చేశారు.పట్టు వస్త్రాలు సమర్పించారు, అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# పేద కుటుంబాలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు





**- ఉద్యోగులు పారదర్శకంగా విధులు నిర్వహించాలి**
**- అర్హత కలిగిన వారికి మాత్రమే ఇల్లు**
**- కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 22 (నిజం చెపుతాం)గురువారం ఉదయం ఇందిరమ్మ ఇళ్ల జాబితా ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు శ్రీరంగాపూర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ముందుగా శ్రీరంగాపూర్ మండలంలోని కంభాళాపూర్ గ్రామంలో వడ్ల భారతమ్మ, శైలజ ఇళ్లను పరిశీలించారు. అప్లోడ్ చేసే సమయంలో ప్రస్తుతం ఉంటున్న ఇంటి ఫోటోలు కాకుండా ప్లాట్ వద్ద దిగిన ఫొటోలు ఉండటంతో అనుమానం వచ్చిన కలెక్టర్ ఇల్లవద్దకు వెళ్లి స్వయంగా పరిశీలించారు. ఉన్న ఇల్లు శిథిలావస్తలో ఉండటంతో భారతమ్మ ఇల్లు కూలగొట్టుకోవడం చూసిన కలెక్టర్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. శైలజ సైతం ఇందిరమ్మ ఇంటికి అర్హురాలిగా నిర్ధారించారు.అనంతరం శ్రీరంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ నమూనా ఇంటిని పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.శేరుపల్లి గ్రామంలో పర్యటించిన కలెక్టర్ పక్కా గృహంలో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు సిఫారసు చేసినట్లు గుర్తించారు. క్షుణ్ణంగా పరిశీలించకుండా అర్హత లేని వారి పేరును ఇందిరమ్మ ఇంటికి సిఫారసు చేసిన పంచాయతీ సెక్రెటరికీ షోకాజ్ నోటీసులు జారి చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ను ఆదేశించారు.కిందిస్తాయి ఉద్యోగి చేసిన సిఫారసు ను పరిశీలించకుండా అప్లోడ్ చేసినందుకు మండల అభివృద్ధి అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉద్యోగులు పారదర్శకంగా పనిచేయాలని, క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాక ప్రతిపాదనలు సిఫారసు చేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, హౌసింగ్ డి ఇ విటోభా, తహసిల్దార్ మురళి, ఎంపీడీఓ రవినారాయణ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 22 (నిజం చెపుతాం)రాష్ట్ర వ్యాప్తంగా రానున్న రోజుల్లో ఉరుములతో కూడిన వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, విపత్తు నిర్వహణ ప్రత్యేక అరవింద్ కుమార్, పౌర సరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహాన్ జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ రానున్న మూడు నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వడగళ్ల వర్షం పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రైతులు పండించిన ధాన్యం తడిచిపోకుండా కొనుగోలు వేగవంతం చేయడంతో పాటు వర్షం పడితే తడిచిపోకుండా టార్పాలిన్ లు కప్పి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 2.90 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మిల్లులు, గోదాములకు తరలించడం జరిగిందని తెలిపారు. మరో 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని, ధాన్యం తడిచిపోకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వాతావరణ రిపోర్టు ముందుగా తెలుసుకోడానికి దామిని యాప్,వర్షాభావ వాతావరణం పరిస్థితులు ముందుగా తెలుసుకోడానికి ప్రజలు డామిని యాప్ ను మొబైల్ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ముఖ్యంగా రైతులు ఈ యాప్ వల్ల ముందస్తుగా వాతావరణ వివరాలు తెలుసుకొని పంట నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చున్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, పిడి డిఆర్డిఓ ఉమాదేవి, కో ఆపరేటివ్ అధికారి బి.రాణి, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్ తదితరులు టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# ఘనంగా ఎర్రగట్టు హనుమాన్ జయంతి ఉత్సవాలు





**- మొగిలి మషన్న ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో**
**- ముఖ్య అతిథిగా శ్రీశ్రీ రాష్ట్ర హనుమాన్ పీఠాధిపతి జయరాం స్వామి**
**- భక్తిశ్రద్ధలతో ఊరేగింపు**

ఏదుల మండలం రిపోర్టర్ 22 (నిజం చెపుతాం)ఏదుల మండల కేంద్రంలో నేడు జరిగిన వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు. హనుమాన్ జయంతి అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించడానికి ఏదుల మండలంలోని అంజనేయ స్వామి ఆలయాలు ముస్తాబై భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను ఆలయ కమిటీ పూర్తి చేసింది. హనుమాన్ జయంతి సందర్భంగా ఏదుల గ్రామ ప్రజలు ర్యాలీతో స్వాములకు ఘన స్వాగతం పలికారు. ఆలయ కమిటీ అవర్ణాలను కాషాయ జెండాలతో అలంకరించారు. హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉదయం ఏడు గంటలకు ఏదుల ఎర్రగట్టు వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అదేవిందగా జెట్టి రామచంద్రయ్యా దంపతులు 41 రోజులు పూజలో ఉన్న హనుమాన్ లడ్డూ వేలం పాటలో లక్షా నూట పదహారులు తో కైవసం చేసుకున్నారు. నైవేదం పాటలో శంకర్ దంపతులు 29116రూ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ కాంత్ చార్యులు,ఆలయ కమిటీ శ్రీనివాస్ రెడ్డి,కేశవులు, మొగిలి ఆంజనేయులు, శేషయ్య, నెల్లి శ్రీనివాస్ రెడ్డి, కోమీటి సురేష్, టాప్ప బీచుపల్లి, కాటమోని నరసింహ,కాటమోని పరుష రాములు,

# కీర్తిశేషులు నరేడ్ల శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ

హైదరాబాద్ 22 (నిజం చెపుతాం) అందరూ ఆహ్వానితులేసామాజికవేత్త తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య క్యాట్కో అధ్యక్షులు కీర్తిశేషులు నరేడ్ల శ్రీనివాస్ (లోకసత్తా శ్రీనివాస్) విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమము ఫిలిం సొసైటీ కరీంనగర్ నందు 23-5-2025 ఉదయం 10-30 గంటలకు జరుగును,ఈ కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్,తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు, మరియు పమేల సత్పతి ఐఏఎస్ జిల్లా పాలన అధికారి కరీంనగర్, సయ్యద్ ముజఫర్,కోల రామచంద్రారెడ్డి, లక్ష్మణ్ కుమార్,వెంకటేశ్వర్ రావు, చంద్ర ప్రభాకర్, ప్రకాష్ హెూల్ల, రఘురామ్ తదితర



వినియోగదారుల మండలి బాధ్యులు లోక్సత్తా, తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు అభిమానులు పాల్గొనిదరు.అని క్యాట్కో అధ్యక్షులు వేముల గౌరీ శంకర్ రావు అధ్యక్షులు శంకర్ లాల్ చౌరసియా, ఉపాధ్యక్షులు సంపత్ కుమార్, ఉపాధ్యక్షురాలు భాగ్యవతి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి విశ్వధర్ రాజు,కార్య వాహక కార్యదర్శి %ూ%. సోమయ్య మహిళా కార్యదర్శి శిల్పారెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు శివ పార్వతి తదితరులు తెలియపరిచినారు.

# లిహనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



## - సహాయం అందించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు.

ఏటూరునాగారం(ములుగు) మే 22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారంమండలంలోని ఓడవాడ కు చెందిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో, హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి, కాకులమర్రి లక్ష్మణ్ బాబు బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ₹10,000/- గుడి నిర్వాహకులకు విరాళంగా అందజేశారు.లి ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాస్ సునీల్ కుమార్, తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, గండేపల్లి నర్సయ్య, శ్రీను, గుడి నిర్వాహకులు . వంగాల వీరన్న, వావిలాల పోశయ్య, అంతటి నాగరాజు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, బోట తిరుపతమ్మ, లొట్టా పెట్టల రాజేష్, పాపయ్య స్వామి, మెరుగు వెంకటేశ్వర్లు, దాసరి సమ్మయ్య, వంగరి బిక్షపతి, చిప్ప నాగరాజు, బిక్షపతి, ఆకునూరి యశ్వంత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# విద్య మాత్రమే జీవితాల్లో వెలుగులను తెస్తుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ మే 22 టౌన్ రిపోర్టర్( నిజాం న్యూస్)జీవితమంతా దళితుల అభివృద్ధికి కృషి చేసిన భాగ్యరెడ్డి వర్మ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించింది. దానిలో భాగంగా నేడు భాగ్యరెడ్డి వర్మ జయంతిని నర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా గురువారం రోజున కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారీ, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సామాజిక మార్పు కోసం చాలా మంది గొప్ప నాయకులు కృషి చేయడం జరిగిందని అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణకు%జూ% సంబంధించిన చాలా మంది నాయకులకు గుర్తింపు రాలేదని వాళ్ళల్లో భాగ్యరెడ్డి వర్మ గారు ఉన్నారని దళితులపట్ల వివక్ష వీడాలని దానికి విద్యమాత్రమే మార్పు తీసుకోస్తుందనే సంకల్పం తో 1910నుండి 1930 సంవత్సరాల మద్యలో ఎన్నో స్కూళ్ళు ను వారు నెలకొల్పి ప్రారభించడం జరిగిందని, మూఢ నమ్మకాలను తగ్గించాలనే ఉద్దేశ్యం తో సొంతంగా ఒక సామాజిక సంస్థను నెలకొల్పి ప్రజల్లో చైతన్యానికి నాంది పలికారని ఎటువంటి విద్యాప్రమాణాలు లేని ఆ కాలంలోనే వారు వీటన్నిటి మీద పోరాటం చేయడం జరిగిందని కావున ఇటువంటి మహోన్నత వ్యక్తులను స్మరించుకొని వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు స్ఫూర్తిని పొంది కృషి చేయాలని అన్నారు. గురుకులాలలో పిల్లలను గొప్పగా తీర్చిదిద్దవచ్చు అని వాటి ద్వారా విద్యార్థుల భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చని అని చెప్పిన మొదటి వ్యక్తి నూకల రాంచంద్ర రెడ్డి అని అన్నారు.ఇటువంటి మహనీయులను తెలంగాణ ఏర్పడిన తరువాత వారి సేవలను గుర్తుకు చేసుకుని వారి ఆశయాలు నెరవేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నదని అధికారులు, ఉద్యోగులు వారు చేసిన కృషి, వారి ఆశయాలను ప్రేరణ పొంది వారు చూపిన మార్గం లో నడిచే ప్రయత్నం చేసి అందులో భాగస్వామ్యం అవుతారని ఆశిస్తూ భాగ్యరెడ్డి వర్మ గారి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ,



ఇటువంటి గొప్ప నాయకుల చరిత్ర తెలుసుకుంటూ వారు చూపిన మార్గంలో నడిచినపుడే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిఎం.నరసింహస్వామి,జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి పొంగులేటి హామీ



గార్ల, మే 22, నిజం న్యూస్:- గార్ల రాంపురం పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి గార్ల రూట్ గా విచ్చేసిన సందర్భంగా, వినతి పత్రం మరియు ఎస్టిమేషన్ కాపీ అందించిట్లు వెంటనే స్పందించి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావూరి వెంకటరామయ్య వెంకట్ రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షైక్ యాకూబ్ పాషా బాదావత్ రవి హతిరం అఖిలపక్ష నాయకులు మురళి, విమల్ కుమార్ జైన్ జంపల వెంకన్న వెంకన్న పానుగంటి రాధాకృష్ణ బాబా వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వేగంగా తరలించండి

మహబూబాబాద్ మే 22 టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్) కల్వల, తాళ్లపూసపల్లి, కేంద్రాలను స్వయంగా పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు గురువారం మహబూబాబాద్ మండలం, కల్వల, తాళ్లపూస పల్లి, గ్రామలలోనీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలోని కల్వల గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏలాంటి ఇబ్బందికర పరిస్థితులు లేవని, రైతులు అప్రమత్తంగా ఉన్నారని, ఈ కేంద్రంలో కేవలం 500 మెట్రిక్ టన్నుల దాన్యం మాత్రమే కలదని, ఈరోజు, రేపటిలోగా పూర్తిగా అట్టి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుంది అన్నారు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అధికారులు, రైతులు అప్రమత్తంగా ఉంటే ఎలాంటి నష్టం జరగకుండా ఉంటుందని సూచించారు ఇప్పటికే జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులను నియమించి రవాణా సంబంధిత విషయాలపై ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సంబంధిత సిబ్బంది హమాలీలు రవాణా తదితర సదుపాయాలపై కలెక్టర్ నిరంతరం టెలికాన్ఫరెన్సులు, సమీక్షలు సమావేశాలు నిర్వహిస్తూ ఉన్నారని జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మచారి, ఏఎంసి చైర్మన్ సంజీవరెడ్డి, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు,డి ఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, స్థానిక తహసీల్దార్, తదితరులు కలిసి రైతులతో మాట్లాడారు అప్పటికప్పుడే సంబంధిత లారీ కాంట్రాక్టర్స్ రైస్ మిల్లర్స్ తో టెలిఫోన్లో మాట్లాడి తగు సూచనలు జారీ చేసి హమాలీలతో మాట్లాడి సమస్య పరిష్కరించారు,



రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు పడే సూచన ఉన్నందున రైతులు తగు చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు ధాన్యం కొనుగోలు రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ గాని, స్థానిక తహసీల్దారులకు గాని, కేంద్రాల నిర్వాహకులకు గాని తెలియపరచాలని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు జిల్లా యంత్రాంగం పూర్తిగా ధాన్యం రవాణా పై ఉందని సూచించారు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం నాలుగు రెట్లు అధికంగా ధాన్యం దిగుబడి అయినా ముందస్తు ప్రణాళికలతో జిల్లాలో ఇప్పటికే 90 శాతం దాన్యం కొనుగోళు పూర్తి చేసినట్లు వారం రోజుల లోపు మిగతా లక్ష్యాలను పూర్తి చేయుటకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉన్నారన్నారు,

# భూపాలపల్లి జాతీయ రహదారిపై ఆటో - కారు ఢీ, ఇద్దరి దుర్మరణం, మరికొందరికి తీవ్ర గాయాలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 22: సరస్వతి పుష్కరాలకు వెళ్లి వస్తున్న కారు, పుష్కరాలకు వెళ్తున్న ఆటో గురువారం జాతీయ రహదారిపై భూపాలపల్లి మండలం కమలాపూర్ క్రాస్ కు రెండు కిలోమీటర్ల సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదం లో ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. వివరాలలోకి వెళితే హైదరాబాద్ చెందిన ఓ కుటుంబం పుష్కర స్నానం ముగించుకొని కాళేశ్వరం నుండి వాగనార్ కారులో భూపాలపల్లి వైపు వస్తున్న క్రమంలో, జయశంకర్ జిల్లా చిట్యాల మండలం నైన్ పాక శివారు కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన మరో కుటుంబం 8 మంది ఆటోలో పుష్కర స్నానానికి కాళేశ్వరానికి వైపు వెల్తుండగా కారు-ఆటో ఎదురెదురుగా ఢీ కొన్నాయి. కాగా ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తుల కాళ్ళకు, చేతులకు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. అలాగే కారులో ప్రయానిస్తున్న మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్సు లో భూపాలపల్లి వంద పడకల ఆసుపత్రి కి తరలించగా కుమ్మరపల్లికి చెందిన విష్ణు, రజిత మార్గమధ్యలోనే మృతి చెందాగా మరో ఇద్దరు నరసింహ, ఫిర్షాత్ ల పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించారు. మిగతా క్షతగాత్రులకు భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లోనే చికిత్స అందిస్తున్నారు.





# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో జిల్లాను ముందంజలో ఉంచాలి

## - జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22, (నిజంచెప్తా%శీ% న్యూస్).గురువారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో డాక్టర్ బి రవి రాథోడ్ , డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ప్రోగ్రామ్ ఆఫీసర్స్, ఎపిడమిక్ టీం తో రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన ముందు జాగ్రత్తల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా మండల పరిధిలో ఎపిడమిక్ టీమ్ లను ఏర్పాటు చేసుకోవాలని, ముందస్తుగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని, మూడు నెలల ముందు మందులు తెప్పించుకోవాలని, స్టాఫ్ అంతా సన్నద్ధంగా ఉండాలని అన్నారు. జాతీయ కార్యక్రమాలు మెటర్నల్ చైల్డ్ హెల్త్, విస్తృత వ్యాధి నిరోధక టీకాలు, సమీక్షిస్తూ జిల్లాలో డెలివరీ పాయింట్స్ ఏర్పాటు చేయాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, సి సెక్షన్ రేట్ తగ్గించాలని, వర్షాకాలంలో వచ్చు వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా వ్యాధులు రాకుండా ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలలో ప్రజల భాగస్వామ్యం పెంపొందించాలని పేర్కొన్నారు.ఆయుష్ డిస్పెన్సరీవైద్యాధికారులు,ఫార్మసిస్టులు, స్టాఫ్ తో సమీక్షించి మాట్లాడుతూ, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆయుష్ డిస్పెన్సరీ స్టాఫ్ అందరు కూడా సమయపాలన పాటించాలని ఆయుష్ మందులను కూడా పంపిణీ చేస్తూ, ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం హెచ్ ఓలు డాక్టర్ ప్రమీల, డాక్టర్ సుధీర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, హెల్త్




ఎడ్యుకేటర్స్ కె.వి.రాజు,పురుషోత్తం, శారద, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, శ్రీరామ్,సిసి అనిల్, హెచ్ వో లు లోకియా, స్వామి, డిపిఓ నీలోహన, డి డి ఎం రాజ్ కుమార్, ఎపిడి మాలోజిస్ట్ రవి,సపోర్టింగ్ స్టాఫ్ అందరు కూడా పాల్గొన్నారు.

# వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రత్యేక పథకాలు

## - యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ గంటి.కమలాకర్

నర్సంపేట నియోజకవర్గఇంచార్జి మే 22(నిజం న్యూస్)వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు ప్రత్యేక రుణ పథకాలు అందజేయనున్నట్లు యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ గంటి. కమలాకర్ తెలిపారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయ రంగ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని "అగ్రికల్చర్ రైజ్" పేరిట రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా వరి మిల్లులు, తడి మరియు పొడి ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, గ్రేడింగ్, ప్యాకింగ్ మరియు ఇతర వ్యవసాయ ఆధారిత చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు తక్కువ వడ్డీ రేటుతో ప్రత్యేక రుణాలు మంజూరు చేయబోతున్నది. ఈ నేపథ్యంలో నర్సంపేట యూనియన్ బ్యాంకు మేనేజర్ జీ బాలాజీ ఆధ్వర్యంలో మిల్లర్ల సంఘ భాద్యులతో, వర్తక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ "వ్యవసాయ రంగానికి విలువ జోడించే పరిశ్రమల ప్రోత్సాహంతో రైతులకు మెరుగైన ధరలూ, ఉపాధి అవకాశాలూ అందుతాయన్నారు. ఈ క్రమంలోనే రుణాల ప్రక్రియను వేగవంతం చేసి, సులభంగా రుణాలు అందుబాటులోకి తెస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ గంటి. కమలాకర్, డిప్యూటీ రీజినల్ హెడ్ మహేష్, బ్రాంచ్ మేనేజర్ జీ.బాలాజీ, ఫీల్డ్ ఆఫీసర్ శుశాంత్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు గోనెల రవీందర్, ఇరుకు కొటేశ్వర్,




కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు దాసరి నర్సింహ రెడ్డి,బ్యాంక్ మిత్ర అడ్డగట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాల కుట్ర

## - ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

ఏటూరునాగారం(ములుగు)మే22 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:తెలంగాణ ప్రజల జలప్రదాయని తెలంగాణ రైతాంగానికిఒకదైవమైనటువంటి కాళేశ్వరం ప్రాజెక్టు పట్ల కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కలిసి చేస్తున్నటువంటి కుట్రలకు తెరదించేటువంటి కాళేశ్వరం సమగ్ర నివేదిక తెలంగాణ రైతుల ముందు బీఆర్ఎస్ పార్టీ పెడతాఉన్నది దీన్ని సమగ్రంగా ప్రతి నిష్ణాతులు చదువుకున్న మేధావులు విజ్ఞావంతులు విద్యావేత్తలు అదేవిధంగా సమాజ హితం కోరేతెలంగాణఉద్యమకారులు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన అన్ని వర్గాల ప్రజలు కాళేశ్వరం సమగ్ర నివేదికను ముఖ్యంగా చదివి అన్ని విషయాలుఅర్థంచేసుకోవాలని ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబులి విజ్ఞప్తి చేస్తున్నాను ముఖ్యంగా ఒక పిల్లర్ కు తీవ్ర నష్టం జరిగితే మరొక రెండు పిల్లర్లకు పగుళ్లు తేలితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై దుష్ప్రచారం సరికాదని అలాంటి దుష్ప్రచారాన్నిమానుకోవాలని లేనిచో రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని లక్ష్మణ్ బాబు అన్నారు.

# యోగాంధ్ర 2025 కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం పని చేయాలి




**- జిల్లా కలెక్టర్ షణ్మోహన**

కాకినాడ, మే 22 (నిజం ప్రతినిధి): గురువారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఇతర ముఖ్య శాఖల అధికారులతో కలిసి జిల్లాలో యోగ ఆంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న యోగా శిక్షణా తరగతులు, వివిధ రకాల పోటీల తదితర అంశాలపై జిల్లా కలెక్టర్.. అధికారులతో చర్చించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో యోగా ఆంధ్ర 2025 కార్యక్రమం సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకు సంబంధిత అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నెల 24 నుంచి ప్రతిరోజు యోగ పై ప్రత్యేక కార్యక్రమంనిర్వహించాలన్నారు. వివిధ రకాల పోటిలకు సంబంధించి గ్రామ స్థాయిలో మే 26 నుంచి 29 వరకు, మండల స్థాయిలో జూన్ 02 నుంచి 07 వరకుబీ జిల్లా స్థాయి పోటీలు జూన్ 09 నుంచి 14 వరకు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. అదేవిధంగా శిక్షణ తరగతులకు సంబంధించి యోగా ట్రైనర్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు,డీపీవో వి.రవికుమార్, ఆయుష్ వైద్య అధికారి డా.ఎంఎస్.ఆలీ, డీడీ ఐ అండ్ పీఆర్ డీ.నాగార్జున, కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వెంకటరావు, కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ కాకినాడ జిల్లా మహానాడు








**- ఆకట్టుకున్న పలువురి ప్రసంగాలు**
**- కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పించాలి**
**- 10 లక్షల కోట్ల అప్పుకి వడ్డీలు కడుతున్నాం**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజాం బ్యూరో ( రామరాజు)మే 22: -టీడీపీ నిర్వహించిన కాకినాడ జిల్లా మహానాడు - 2025 విజయవంతం అయింది. ఈ మహానాడులో పలువురు నాయకులు చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. గురువారం కాకినాడలోని గోదావరి కళాక్షేత్రంలో నిర్వహించిన కాకినాడ జిల్లా టీడీపీ - 2025 మహానాడును ముందుగా టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పహల్గాం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన పౌరులకు ఘన నివాళి అర్పించారు. అలాగే టీడీపీ జెండా మోసి అశువులు బాసిన కార్యకర్తలకు, దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు కొంత సేపు మౌనం పాటించారు. మహానాడు కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యేలు జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ), వరుపుల సత్యప్రభ, వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), నిమ్మకాయలు చినరాజప్పలతోపాటు ఇన్చార్జిలు, ప్రముఖులుగా వ్యవహరిస్తున్న వారు ఆయా నియోజవర్గంలలో ఉన్న సమస్యలను లేవనెత్తారు. వారిలో ముఖ్యంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేసిన ప్రసంగం కార్యకర్తలను ఆకట్టుకుంది. రాజకీయం తీర్మానంపై మాట్లాడారు. కార్యకర్తలకు ప్రజలు నుండి దోచుకోకుండా వారికి ఆర్థిక స్థితి కల్పించి ఆదుకోవాలన్నారు. అలాగే కాకినాడ జిల్లాలో తెలుగుదేశం పరిస్థితి బాగోలేదని పదవులు ఒకే పార్టీకి కట్టబెట్టడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. మిత్రధర్మం పాటిస్తూనే టీడీపీ కార్యకర్తలకు నిష్పత్తిగా న్యాయం చేయాలని నెహ్రూ సూచించారు. కాకినాడ జిల్లాలో గతంలో జిల్లాలో 21 మంది ఎమ్మెల్యేలు ఉండేవారని తామంతా సమిష్టి నిర్ణయాలను తీసుకొని రాష్ట్రస్థాయిలో తెలియజేసే వారన్నారు. అందుకు దానికి ప్రతిస్పందన వచ్చి జిల్లా అభివృద్ధికి బాసటగా ఉండేదన్నారు. ప్రస్తుతం ఉన్న కాకినాడ జిల్లాలోని ఏడుగురు ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కొరవడిందని జిల్లాపై అభివృద్ధి నిమిత్తం కూర్చొని చర్చించుకున్న సంఘటన లేదన్నారు. కాకినాడలో సెజ్ను 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేశారని అందులో ఎటువంటి పరిశ్రమలు రాకపోవడంతో యువత, నిరుద్యోగులు నిరాశలో ఉన్నారన్నారు. కడపలో నిర్వహించే రాష్ట్ర మహానాడు తర్వాత అయినా తామంతా జిల్లా అభివృద్ధిపై సమీక్షించేందుకు నిర్ణయం తీసుకుంటామన్నారు. గతంలో సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు సమస్య వస్తే తమ అభిప్రాయాలు తెలుసుకొని చర్చించేవారని ఇప్పుడు అవకాశం లేకపోవడం పట్ల జిల్లాలో జిల్లా అభివృద్ధి కుంటుపడిందని చెప్పారు. కార్యకర్తలకు ఆర్థిక భరోసా కల్పించి వారి ఎదుగుదలకు ప్రోత్సహించాలని నెహ్రూ అభిలాషించారు ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను గత సీఎం జగన్ తన అవివేకతనంతో నాశనం చేసి రాష్ట్రాన్ని అధోగది పాలు చేశారన్నారు. 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారన్నారు. వాటికి ప్రజల నుంచి వచ్చిన పన్నులను వడ్డీలుగా చెల్లిస్తున్నామన్నారు. దేశంలో అందరికంటే ఎక్కువగా 32 వేల కోట్లు రూపాయలు పింఛన్లకు ఇస్తున్నామని వచ్చే నెల నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెస్ఎంఇ పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించుతున్నట్లు చెప్పారు. 2047కి దేశంలో మన రాష్ట్రం అభివృద్ధిలోఅగ్రభాగంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళిక రూపొందించారన్నారు. తెలుగుదేశం కార్యకర్తను గౌరవించి వారి ఉన్నతికి ప్రోత్సహించే పార్టీగా అభివర్ణించారు. గత సీఎం జగన్ అన్ని వ్యవస్థలను నాశనం చేశారని ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితిని చంద్రబాబు చక్కబెడుతున్నారని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, నాయకులు చిక్కాల రామచంద్రరావు, ఎస్వీఎస్ఎన్ వర్మ, పిల్లి సత్తిబాబు, వాసిరెడ్డి ఏసుదాసు, కటకంశెట్టి బాబి, మహాసేన రాజేష్, తోట నవీన్, సుర్ల లోవరాజు, తుమ్మల సునీత, వేటుకూరి నాగమణి, వనమాడి మోహన్ వర్మ, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహన్రావు, పెంకే శ్రీనివాస్ బాబా, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎన్టీఆర్తో కలిసి పని చేసిన సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు, నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూలను ఘనంగా సన్మానించారు.


# ఉప్పాడ సముద్రంలో గల్లంతైన యువకుడి మృతి దేహం లభ్యం



పిఠాపురం కాంసెన్సీ (నిజం రిపోర్టర్) ఏప్రిల్ 22 ఉప్పాడ సముద్రంలో గల్లంతయిన యువకుడి మృతి దేహాన్ని మత్స్యకారులు పట్టుకున్నారు వివరాల్లోకి వెళితే సోమవారం సముద్రంలో వేటకు ముగ్గురు వ్యక్తులు వెళ్లారు తుఫాను కారణంగా గాలి వేగం ఎక్కువై అలల తాకిడికి పడవ బోల్తా పడింది ఇద్దరు వ్యక్తులు వడ్డుకు రాగా మెరుగు శ్యామ్ అనే యువకుడు గల్లంతయ్యాడు మంగళవారం ఉదయం నుంచి మత్స్యకారులందరూ కొన్ని పడవల సహాయంతో ఎంతో చాకచక్యంగా వెతకడం ప్రారంభించారు సుమారు 48 గంటల (నాలుగవ రోజు) తర్వాత గురువారం తెల్లవారుజామున శ్యామ్ మృతి దేహాన్ని గుర్తించి తీసుకురావడం జరిగింది మృతి దేహాన్ని చూసిన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు

# నేత్ర పర్వంగా హనుమత్ జయంతి వేడుకలు

**- కిట కిట లాడిన దేవాలయాలు**
**- పులకించిన భక్త జన కోటి**



మచిలీపట్నం, మే 22,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో హనుమత్ జయంతి వేడుకలు నేత్ర పర్వంగా జరిగాయి.ప్రాతః కాలమున నుంచే పెద్ద ఎత్తున భక్తులు దేవాలయాలకు తరలి వచ్చారు.శ్రీరామా లయాలు,శ్రీ హనుమాన్ మందిరాలు భక్తులతో కిట కిట లాడాయి.దేవాలయాల్లో ప్రత్యేక పూజలు,అభిషేకాలు, అర్చనలు జరిగాయి.పట్టణంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ సువర్చలా సమేత శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో హనుమత్ జయంతి వేడుకలు వైభవంగా ప్రారంభ మయ్యాయి.ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం,తమల పాకులతో అర్చన,గారెలు,అప్పాలతో స్వామివారికి పూజలు చేశారు.పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.అలాగే స్థానిక సుల్తాన్ నగరంలో వేంచేసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం లో హనుమత్ జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభ మయ్యాయి.వేకువ జామున నుంచే స్వామివారి దర్శనార్థం భక్తులు తరలి వచ్చారు.ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకం,తమలపాకులతో అర్చన,అప్పాలలో అర్చన చేశారు. మహిళా భక్త బృందం ఆద్వర్యంలో శ్రీ హనుమాన్ చాలీసా పారాయణము జరిగింది.దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.దేవస్థానం కార్య నిర్వహణాధికారి కే.వి.గోపాల రావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.రాత్రి స్వామివారి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది.స్వామివారిని నగర పురవీధులలో వూరేగించారు.మహిళలు స్వామివారి కి ఎదురేగి హారతులు ఇచ్చారు.అదేవిధంగా స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత అభయాంజనేయ స్వామి వారి దేవస్థానం లో హనుమత్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు,సిందూరార్చన,అరటి పళ్ళతో అర్చనలు జరిగాయి.అనంతరం ఎప్పాలతో,గారెలతో స్వామివారికి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.దేవస్థానం అధ్యక్ష, కార్యదర్శులు మామిడి మురళీ కృష్ణ, మోట మర్రి బాబా ప్రసాద్ లు కార్యక్రమాలను పర్యవేక్షించారు.అదేవిధంగా స్థానిక ఈడేపల్లిలోని ఆంజనేయ స్వామి వారి దేవస్థానం, బట్టాయి పేటలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం,తదితర దేవాలయాల్లో హనుమత్ జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి.

# శ్రీ శివ కేశవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు



మహాదేవపూర్ (భూపాలపల్లి) మే 22 (నిజం చెపుతాం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని శ్రీ హనుమాన్ శివ కేశవ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా శివుడికి ఉదయం ఐదు గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకం అష్టోత్తరాలు పూజ భస్మాభిషేకం, స్వామివారికి నిర్వహించినారు. అలాగే ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా చందన అభిషేకము తమలపాకు పూజ హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించినారు. ఆలయ అర్చకులు సత్యనారాయణ చారీ తీర్థప్రసాదాలు స్వీకరించినారు. ఈ సందర్భంగా వరంగల్ పట్టణానికి చెందిన తంగళ్ళపల్లి కోటేశ్వర చారి స్వప్న దంపతులు అన్నదాన వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యాపార, వాణిజ్యవర్గాలకు అండగా కూటమిప్రభుత్వం


**- గత ప్రభుత్వంలో మాదిరి వేధింపులు, బెదిరింపులు, దౌర్జన్యాలు లేవు.**
**- స్వేచ్ఛగా, నిజాయితీగా వ్యాపారం చేసుకుంటూనే ప్రజాసేవలో భాగస్వాములు కండి**
**- ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే:22కూటమిప్రభుత్వంలో వాణిజ్య, వ్యాపార వర్గాలవారు ఎలాంటి ఆందోళన, భయం లేకుండా ప్రశాంతంగా తమ కార్యకలాపాలు సాగించుకునే స్నేహపూర్వక సత్సంబంధాలు ఉన్నాయని, గతంలో మాదిరి వేధింపులు, దౌర్జన్యాలు, బెదిరింపులకు స్థానం లేదని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణమండపంలో జరిగిన చిలకలూరిపేట నియోజకవర్గ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. నూతన కార్యవర్గం అధ్యక్ష, కార్యదర్శులు, కొత్తమసు శ్రీనివాసరావు ,అరెకట్ల కోటేశ్వరరావు, కొప్పురావూరి రాధాకృష్ణ మరియు సభ్యులతో ప్రత్తిపాటి ప్రమాణం చేయించిన అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు. చిలకలూరిపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో అన్నివర్గాల వారు ఉన్నారని, కూటమిప్రభుత్వంలో వ్యాపారులకు అవసరమైన అన్ని సహాయసహకారాలు అందుతాయని ప్రత్తిపాటి తెలిపారు. వ్యాపారులు ఎలాంటి అభద్రతాభావానికి లోనుకాకుండా తమ పనులు చేసుకోవచ్చన్నారు. గతంలో నియోజకవర్గంలో వ్యాపారుల్ని, ప్రజల్ని భయపెట్టిన వారు ఇప్పుడు కనిపించకుండా పోయారని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. వ్యాపారులు కష్టపడి పనిచేసుకోవడంతో పాటు, తమ సంపాదనలో కొంత భాగాన్ని ప్రజాసేవకు వెచ్చించాలని, వివిధ మార్గాల్లో పదిమందికి సాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రత్తిపాటి సూచించారు. రాజకీయాలు, వర్గాలకు, అభిప్రాయబేధాలకు అతీతంగా ఛాంబర్ కామర్స్ కార్యకలాపాలు కొనసాగాలని ప్రత్తిపాటి వ్యాపారులకు సూచించారు. ప్రభుత్వం వ్యాపార, వాణిజ్యవర్గాలకు అనేక అవకాశాలు కల్పిస్తోందన్న ప్రత్తిపాటి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, కొత్తగా వ్యాపారరంగంలో అడుగుపెట్టాలనుకునేవారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు తగిన మంచి రోడ్డు, రవాణా సౌకర్యం చిలకలూరిపేటకు ఉందని, భూమి, నీటి వసతులు మరో అనుకూలతని ప్రత్తిపాటి వ్యాపార వర్గాలకు సూచించారు. ఇప్పటికే పేరు ప్రఖ్యాతులు, అనుభవం గడించిన వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అండగా నిలిచి, వారిని ప్రోత్సహించాలని, తద్వారా ఉపాధి అవకాశాలతో పాటు, రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, టిడిపి నాయకులు




నెల్లూరి సదాశివరావు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కందుల రమణ, వక్కలగడ్డ భాస్కర్ రావు, యేల్చురి వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి రవి శంకర్, కనమర్లపూడి రమేష్, మురకొండ మల్లిబాబు, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి తదితరులున్నారు.

# గ్రామసభ లతో ప్రజా సమస్యలు పరిష్కారం




పస్రా ట్రైనింగ్ ఎస్సై ఆంజనేయులుగోవిందరావుపేట ప్రతినిధి మే 22(నిజం చెబుతాం) బుస్సాపూర్ గ్రామంలో పస్రా ట్రైనింగ్ ఎస్సై ఆంజనేయులు ఈరోజు గ్రామసభ ఏర్పాటు చేశారు. దీనిలో ముఖ్యంగా గ్రామాలలో ప్రజలు పడే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా లక్నవరం వచ్చే పర్యాటకుల పూర్తి వివరాలను తెలుసుకోవాలని, వారి ఆధార్ కార్డ్ లను తనిఖీ చేయాలని, తెలిపారు రోడ్ల మీద వెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మైనర్ డ్రైవింగ్ చేయరాదు, యూత్ రాష్ డ్రైవింగ్ చేయరాదు, బహిరంగ ప్రదేశాలలో మద్యపానం నిషేధం, డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను తీసుకోకూడదు, గ్రామాలలో గుడుంబా అమ్మటం నిషేధం, గ్రామాలలోకి ఎవరైనా కొత్తగా వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్ కి ఫోన్ ద్వారా తెలపాలని లేదా 100 కి డయల్ చేయాలని తెలిపారు

# రైతు గోడు పట్టని రజతోత్సవ వేడుకలు...

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (గుంటూరు), ఏప్రిల్ 29-30 తేదీల్లో రజతోత్సవ (60 సంవత్సరాలు పూర్తయిన సందర్భం) సభలు జరుపుకొన్నది. ఈ సభల్లో అనేకమంది ప్రముఖులు రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలు, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు. మొదటిగా గత 60 ఏళ్లల్లో (1964-2024) వ్యవసాయ విశ్వవిద్యాలయం సాధించిన అంశాల్ని క్లుప్తంగా వివరించబడ్డాయి.యూనివర్సిటీ వైస్ ఛాన్సరల్ ప్రొ.శారదా జయలక్ష్మి దేవి, వారి సహాయకులు తమ సంస్థ లక్ష్యాన్ని, ప్రగతిని తెలిపే ఉపన్యాసాలు చేశారు.

# "నిజం చెప్తుతాం" దినపత్రికలో వచ్చిన వార్తకు స్పందన....


నిద్రపోతున్న ఉద్యోగులను వదిలి, వాస్తవాలను వెలికి తీసిన విలేకరులపై ఎందుకు గుర్రు...

Nijam Cheputham Daily Newspaper 22-05-2025 - TS&AP Edition


బుధవారం,మే21,2025 | జనరల్

నిద్రపోరా సామి!! నా ముద్దు మురిపాల సామి!!!.

Nijam Cheputham Daily Newspaper 21-05-2025 - TS&AP Edition

**- సంబంధిత అధికారులు మెమోలు జారీ చేసిన వైనం.**
**- మరల ఇలాంటివి పునరావృతం అయితే సస్పెండ్ చేస్తాం%శీ% అని హెచ్చరికలు జారీ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 22, (నిజం చెప్తాన్యూస్).గత రెండు రోజుల నుండి "నిజం చెపుతా%శీ%"దినపత్రికలో నిద్రపోరా సామి!! నా ముద్దు మురిపాల స్వామి!!! అనే శీర్షిక వచ్చిన వార్తలకు సంబంధిత శాఖ అధికారు లు స్పందించి సంబంధిత ఉద్యోగులపై "మేమో "లను జారీ చేశారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సస్పెండ్ చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు.

## జాతీయస్థాయికి ఎంపికైన ఊషు క్రీడాకారులను అభినందించిన:మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు





చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే: 22 చిలకలూరిపేట పట్టణములో సి.ఆర్ క్లబ్ నందు నడుపబడుతున్న న్యూ షావోలిన్ కుంగూ ఫు అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఊషు పోటీల్లో విజేతలుగా నిలిచి జూన్ నెలలో జైపూర్లో జరగనున్న జాతీయస్థాయికి ఉషు పోటీలకు ఎంపికయిన విద్యార్థులను శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభినందించారు. ప్రతి తల్లిదండ్రులు మార్షల్ ఆర్ట్స్ గురించి తెలుసుకొని విద్యార్థినీ విద్యార్థులు సెల్ఫ్ డిఫన్స్ లో అలాగే ప్రభుత్వంచే గుర్తించబడిన ఆటల పోటీల్లో పాల్గొనే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. ఏ.పి డిప్యూటి సి.యం పవన్ కళ్యాణ్ కూడా అనేక సందర్భాల్లో ఆడపిల్లలపై ఈ సమాజంలో జరుగుతున్న దాడుల నుండి రక్షణ కొరకు ఆడపిల్లలకు, మహిళలకు కుంగ్ ఫు , కరాటే, ఉషు విద్యలు నేర్పించాలని సూచించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే మన చిలకలూరిపేట పట్టణంలో ప్రభుత్వంచే గుర్తించబడినటువంటి ఊషు క్రీడను మన పల్నాడు జిల్లా తరుపున మన స్థానిక సి.ఆర్ క్లబ్లో నేర్పిస్తున్న న్యూ షావోలిన్ కుంగూ ఫు అకాడమీ మాస్టర్స్. వీరు ఉచితముగా మార్షల్ ఆర్ట్స్ లో 9 సవత్సరములుగా శిక్షణ ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయం, వీరిని ప్రోత్సహించి, అందరిస్తున్నన్యూ షావోలిన్ కుంగూ ఫు అకాడమీ గౌరవ అధ్యక్షులు మద్దుల వెంకట కోటయ్యని అభినందించారు అలాగూనే జాతీయ స్థాయికి వెళు తున్న బత్తుల విక్రమ్, పాలపాటి నాగరాజు, షేక్ రబ్బాని,య.మ్ దుర్గ ప్రసాద్, బత్తుల అభి, షేక్.తన్విర్,జి.గగన్...విద్యార్థులకు స్టేట్ మెడల్స్ అందజేశి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చీఫ్ యస్.కె.దరియా వలి, మాస్టర్ యడ్ల సురేష్,కుర్చేటి బ్రహ్మయ్య, కాకి ప్రసాద్, బ్లాక్ బెల్టర్సాకేత్,ఖమృద్దీన్,పాల్గొన్నారు.

# కాపవరం పంచాయతీ మహిళా కార్యదర్శి పై గ్రామ సర్పంచ్ వేధింపులు

**- గ్రామ సర్పంచ్ ని కఠినంగా శిక్షించాలని నియోజకవర్గ దళిత నాయకులు డిమాండ్**

నిజం చెపుతాం,న్యూస్ బిక్కవోలు మండలం ప్రతినిధి మే 22తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలం కాపవరం పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి పై గ్రామ సర్పంచ్ సత్యం శెట్టి వెంకట రమణ వేధింపులు భరించలేక హత్మహత్య ప్రయత్నం చేసింది.విజయలక్ష్మి దళిత మహిళా కావడం తో ఆమెకు నాయం జరగాలి గ్రామ సర్పంచ్ ని కఠినంగా శిక్షించాలని నియోజకవర్గ దళిత నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపవరం గ్రామంలో ప్రస్తుత వైసీపీ సర్పంచ్ వేధింపులు తాళలేక పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిందంటే సదరు సర్పంచ్ ఆమెను ఎన్ని బాధలు పెట్టి ఉంటాడో అర్థం చేసుకోవచ్చని ఆమె ఒక దళిత మహిళ పైగా వికలాంగురాలు కూడాఅని,అటువంటి ఆమెను వేధిస్తున్న సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ ని కఠినంగా శిక్షించాలని వికలాంగురాలు అనికూడా చూడకుండా ఆమె విధులకు ఆటంకం కలిగిస్తూ తీవ్ర మనోవేదనకు గురి చేస్తే ఎవరికీ చెప్పుకోలేక ఆత్మహత్య యత్నానికి పాల్పడిందని. ఆమెను కులం పేరుతో దూషించాడని. గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి దాడుల నుంచి ఇంకా దళితులు కోల్కోలేదని . దళితులకు రక్షణ లేకుండా పోయిందని. సర్పంచ్ వేధింపులు ఎవరికి చెప్పుకోలేక ఇంట్లో వారికి కానీ సాటి ఉద్యోగులకు కానీ ఎవరికీ చెప్పుకోలేక, అధికార పార్టీ వారితో కూడా చెప్పుకోలేక ఏగత్యంతరం లేక చివరకు ఆత్మహత్యకు ప్రయత్నించిందని.కూటమి ప్రభుత్వం,ఇక్కడున్న అధికారులు తక్షణం ఆమెకు రక్షణ కల్పించి ఎవరైతే వైసీపీ సర్పంచ్ సత్యం శెట్టి వెంకటరమణ ఉన్నారో అతని బారి నుండి కాపాడాలని డిమాండ్ చేశారు. ఆమె పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలన్నీ ఎక్కడ ఆమెను వేధిస్తున్నారో అక్కడే ధర్నాకి కూర్చుంటామని హెచ్చరించారు. ఈ విషయం పై కేసు నమోదు చేసి డి.ఎస్.పి విద్య ఇన్విస్టిగేషన్ చేస్తున్నట్టు బిక్కవోలు ఎస్సై రవిచంద్ర తెలయచేసారు



# పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టామన్న ప్రధాని

సిందూరం తుపాకీ మందుగా మారితే ఏం జరుగుతుందో శత్రువులకు చూపించాం" అని ప్రధాని మోదీ చెప్పారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారని, ఈ ప్రతీకార చర్యలో జైషే మహమ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద సంస్థలకు చెందిన సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయని ఆయన పేర్కొన్నారు."నా నరాల్లో రక్తం కాదు, సిందూరం మరుగుతోంది" అని మోదీఉ ద్ఘాటించారు. "ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ ఐక్యంగా ఉ ంది. పహల్గామ్ దాడి తూటాలు 140 కోట్ల మంది భారతీయుల గుండెల్లో గుచ్చుకున్నాయి. మేం ఉగ్రవాదపు గుండెల్లోనే దెబ్బకొట్టాం. ప్రభుత్వం సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చింది. మన సాయుధ దళాలు పాకిస్థాన్‌ను మోకాళ్లపై నిలబెట్టాయి" అని ప్రధాని వివరించారు.ఈ కార్యక్రమానికి ముందు, ప్రధాని మోదీ అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి చేసిన దేష్నోక్ రైల్వే స్టేషన్‌ను ప్రారంభించారు. అలాగే, బికనీర్-ముంబై ఎక్స్‌ప్రెస్ రైలుకు పచ్చజెండా ఊపారు. అనంతరం దేష్నోక్‌లోని ప్రసిద్ధ కర్ణిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పాఠశాల విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.

# దేశంలో మళ్లీ కరోనా అలజడి.. పలు రాష్ట్రాల్లో పెరుగుతున్న కేసులు!

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో కోవిడ్-19 బాధితుల సంఖ్య క్రమంగా అధికమవుతుండటంతో ఆరోగ్య శాఖ అధికారులు నిఘా పెంచి, ముందుజాగ్రత్త చర్యలు ముమ్మరం చేశారు. అయితే, ప్రస్తుతానికి నమోదవుతున్న కేసులన్నీ స్వల్ప లక్షణాలతోనే ఉన్నాయని, ఎటువంటి మరణాలు సంభవించలేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అయినప్పటికీ, ముంబై, చెన్నై, అహ్మదాబాద్ వంటి ప్రధాన నగరాల్లో కేసుల పెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది.మహారాష్ట్ర ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఒక్క ముంబై నగరంలోనే మే నెలలో 95 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయి. జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా నమోదైన 106 కేసుల్లో ఇవి అత్యధికం కావడం గమనార్హం. ప్రస్తుతం 16 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా, వీరిలో చాలామందిని వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కేఈఎం ఆసుపత్రి నుంచి సెవెన్ హిల్స్ ఆసుపత్రికి తరలించారు. ఇన్ ఫ్లుయెంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్ లక్షణాలున్న వారందరికీ కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.మరోవైపు, పుణె నగరంలో ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో యాక్టివ్ కేసులు లేనప్పటికీ, ముందుజాగ్రత్త చర్యగా నాయుడు ఆసుపత్రిలో 50 పడకలను సిద్ధం చేశారు. మే నెలలో మంజరీ ప్రాంతానికి చెందిన 87 ఏళ్ల వృద్ధురాలు మాత్రమే కోవిడ్ బారిన పడి, పూర్తిగా కోలుకున్నారని పుణె మున్సిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగం చీఫ్ డాక్టర్ నీనా బోరాడే తెలిపారు. నగరంలోని సివిక్ ఆసుపత్రుల్లో ప్రస్తుతం పరీక్షలు నిర్వహించడం లేదని, కేంద్రం నుంచి కొత్త మార్గదర్శకాల కోసం ఎదురుచూస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# కుప్పకూలిన మార్కెట్లు: సెన్సెక్స్ 1000 పాయింట్లు డౌన్, నిఫ్టీ 24,550 దిగువకు!

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ప్రతికూల సంకేతాల నేపథ్యంలో కీలక సూచీలైన నిఫ్టీ50, బీఎస్ఈ సెన్సెక్స్ కుప్పకూలాయి. మధ్యాహ్నం 1:46 గంటల సమయానికి నిఫ్టీ50 ఏకంగా 289 పాయింట్లు (1.16%) నష్టపోయి 24,524.75 వద్ద ట్రేడవుతుండగా, బీఎస్ఈ సెన్సెక్స్ 947 పాయింట్లు (1.16%) క్షీణించి 80,649.22 వద్ద కొనసాగుతోంది. అంతకుముందు సెన్సెక్స్ వెయ్యి పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 24,550 మార్కు దిగువకు పడిపోయింది.ఈ పతనానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి దిగ్గజ కంపెనీలతో పాటు ఫైనాన్షియల్, ఐటీ రంగాల షేర్లు ప్రధానంగా కారణమయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు బీఎస్ఈలో 1.5% క్షీణించి రూ.1,406 వద్దకు చేరుకుంది. దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టాల్లోనే పయనించాయి. నిఫ్టీ ఆటో, ఎఫ్ఎంసీజీ, ఐటీ, ఫార్మా, కన్జ్యూమర్ డ్యూరబుల్స్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాలు 1% నుంచి 1.5% వరకు నష్టపోయాయి. నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్స్ సూచీలు కూడా 0.7% వరకు తగ్గుదల నమోదు చేశాయి. బ్రాడర్ మార్కెట్‌లో నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.5% తగ్గగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.2% స్వల్ప నష్టాన్ని నమోదు చేసింది. ఈ పరిణామాలతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2.6 లక్షల కోట్లు తగ్గి, రూ.438.56 లక్షల కోట్లకు చేరినట్లు ఓ నివేదిక వెల్లడించింది.

# ఆపరేషన్ సిందూర్ ఎందుకు ఆగిపోయిందో మోదీ చెప్పాలి

జాతీయ భద్రతా సలహాదారు గానీ, విదేశాంగ మంత్రి గానీ ఎవరూ దీనిని ఖండించడం లేదు. అందరూ నిశ్శబ్దంగా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తోంది" అని అన్నారు.డొనాల్డ్ ట్రంప్ ఒకేసారి ప్రధాని మోదీని, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను పొగడటం చూస్తుంటే, భారత్, పాకిస్థాన్‌లను ఒకే గాటన కడుతున్నట్లుంది. ఇది మాకు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. ప్రధాని మోదీ ఈ విషయంలో ఎందుకు మౌనంగా ఉంటున్నారు?" అని జైరాం రమేశ్ ప్రశ్నించారు.ఇతర దేశాలకు ప్రతినిధి బృందాలను పంపడం ద్వారా అసలు సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని, దానికి బదులుగా ట్రంప్ చేస్తున్న ఆరోపణలకు ప్రధాని మోదీ స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. "ప్రధాని మోదీ తరచూ ట్రంప్‌ను 'నా మిత్రుడు' అని సంబోధించేవారు. ఇప్పుడు ఆ మిత్రుడే 'ఆపరేషన్ సిందూర్' తన వల్లే ఆగిపోయిందని చెబుతున్నారు. అసలు 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు ఆగిపోయిందో తెలియక దేశ ప్రజలు అయోమయంలో ఉ న్నారు. ఈ ప్రశ్నలకు ప్రధాని మోదీ తప్పక జవాబివ్వాలి" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.ఇటీవల దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసాతో జరిగిన ఒక సమావేశంలో డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, "పాకిస్థాన్, భారత్‌తో మేం ఏం చేశామో గమనించండి. మేం ఆ సమస్యను పరిష్కరించాం. బహుశా వాణిజ్య చర్చల ద్వారానే దాన్ని చక్కదిద్దినట్లు నేను భావిస్తున్నా. మేం భారత్‌తో ఒక పెద్ద ఒప్పందం చేసుకుంటున్నాం. పాకిస్థాన్‌తో కూడా ఒక పెద్ద ఒప్పందం చేస్తున్నాం. కాల్పులు తీవ్రతరమవుతున్న సమయంలో మేం వారితో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దాం. ఆ తర్వాత రెండు రోజులకు ఏదో జరిగితే, అది ట్రంప్ తప్పన్నారు. కానీ పాకిస్థాన్‌లో కొందరు అద్భుతమైన వ్యక్తులు, మంచి నాయకులు ఉన్నారు. భారత్ నా మిత్రదేశం. మోదీ, గొప్ప వ్యక్తి" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# కమీషన్ల నుంచి డైవర్షన్ కోసమే కాళేశ్వరం డ్రామా

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలు నిలకడగా వెలుగులోకి వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ల వ్యవహారం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే కాళేశ్వరంపై అనవసర రాద్ధాంతం చేస్తోందని ఆయన ఆరోపించారు.హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఒక బ్యారేజీలో రెండు చోట్ల పగుళ్లు కనిపిస్తే, ఏదో పెను ప్రమాదం జరిగిపోయినట్లుగా చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. ఘోష్ కమిటీ విచారణ పూర్తయిందని ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పుడు కొత్తగా నోటీసులు జారీ చేయడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఇది కేవలం ప్రజల దృష్టిని మళ్లించే వ్యూహంలో భాగమేనని అభిప్రాయపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారశైలి ఒక అపరిచితుడిలా ఉందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి అప్పు పుట్టడం లేదని ఒకవైపు 'రెమో'లా చెబుతారు... మరోవైపు రూ. లక్షా 60 వేల కోట్ల రూపాయల అప్పు చేశామని 'రామం'లా చెబుతారు అని ఎద్దేవా చేశారు. ఇదివరకే ఇచ్చిన హామీలకే దిక్కులేని పరిస్థితుల్లో, ఇప్పుడు కొత్తగా నల్లమల డిక్లరేషన్ ప్రకటించాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన నిలదీశారు.గత నెల రోజులుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు ప్రపంచ సుందరీమణులు, మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం వంటి అంశాల చుట్టే తిరుగుతున్నాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తాము నిర్మించిన కట్టడాల ముందే ఈ ప్రపంచ సుందరీమణులు ఫొటోలు దిగుతున్నారని ఆయన అన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్: బీజాపూర్‌లో ఐదుగురు మావోయిస్టులు హతం

కాగా, నిన్న నారాయణ్‌పూర్ జిల్లా అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు హతమైన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు కూడా మృతి చెందాడు. అలాగే, బాపట్ల జిల్లాకు చెందినట్లుగా భావిస్తున్న మరో కీలక నేత సజ్జ నాగేశ్వరరావు కూడా ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. అయితే, మృతదేహాలను గుర్తించి, పోస్టుమార్టం నిర్వహించిన తర్వాతే ఈ విషయంపై అధికారిక స్పష్టత రానుంది. ఈ ఘటనలో గాయపడిన రమేష్ అనే జవాను ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడంతో, మొత్తం ఇద్దరు జవాన్లు మరణం పొందినట్లయింది.కొనసాగుతున్న కూంబింగ్, మృతదేహాల గుర్తింపుఅబూజ్‌మాడ్ ఘటన స్థలంలో భద్రతా బలగాలు ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. గాయపడి తప్పించుకున్న మావోయిస్టుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. దట్టమైన అటవీ ప్రాంతం కావడం, భారీ వర్షం కురుస్తుండటంతో మృతదేహాలను తరలించే ప్రక్రియ ఆలస్యమవుతోందని పోలీసు వర్గాలు తెలిపాయి. కొన్ని మృతదేహాలను మాత్రమే నారాయణ్‌పూర్ ఆసుపత్రికి తరలించారు. మృతుల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత, వారి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు.వ్యూహాత్మక దాడి, కేంద్రం ప్రశంసలుకర్రె గుట్టలో సుమారు 24 రోజుల క్రితం జరిగిన ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మరణించినప్పటికీ, అగ్రనేతలు తప్పించుకున్నారు. దీంతో, అబూజ్‌మాడ్‌ను సురక్షిత ప్రాంతంగా భావించి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు నంబాల కేశవరావు నేతృత్వంలో కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో స్థాయి నేతలు సమావేశమైనట్లు ఇంటెలిజెన్స్ వర్గాలకు సమాచారం అందింది.

# తమిళనాడు మద్యం కేసులో ఈడీ దర్యాప్తుపై స్టే

తమిళనాడులోని ప్రభుత్వ మద్యం దుకాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) చేపట్టిన దాడుల విషయంలో సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడీ "అన్ని హద్దులూ మీరుతోందని", సమాఖ్య పాలన భావనను ఉల్లంఘిస్తోందని వ్యాఖ్యానిస్తూ, అవినీతి ఆరోపణలపై తదుపరి చర్యలను తక్షణమే నిలిపివేయాలని గురువారం ఆదేశించింది. కేసు విచారణను వెకేషన్ తర్వాత చేపడతామని పేర్కొంది.మద్యం రవాణా, బార్ లైసెన్సుల మంజూరు, బాటిల్ తయారీ సంస్థలు మరియు డిస్టిలరీలతో కుమ్మక్కై నిధుల దుర్వినియోగం ద్వారా లెక్కల్లో చూపని నగదును ఆర్జించారన్న ఆరోపణలపై ఈడీ మార్చిలోనూ, గత వారంలోనూ తమిళనాడులోని ప్రభుత్వ మద్యం దుకాణాలపై దాడులు నిర్వహించింది. ఈ దాడుల సమయంలో అనేక మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని, వాటిలోని డేటాను క్లోన్ చేశారని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.